రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టింది

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

3rd ANNIVERSARY CELEBRATIONS

గత రెండు సంవత్సరాలుగా ఆదరించిన పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు కృతజ్ఞతలు
ఎడిటర్ - చల్లా శ్రీకాంత్, చీఫ్ ఎడిటర్ - చల్లా శ్రీనివాసరావు

RNI : APBIL/2023/86665


# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 13 | బుధవారం 20 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 13 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 20 WEDNESDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00

## పీ4 కింద దత్తత.. స్వచ్ఛందమే: సీఎం చంద్రబాబు



మంగళగిరి: ఏపీలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పీ4 అమలు కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. బంగారు కుటుంబాలు– మార్గదర్శులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. ఉగాది రోజు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ప్రభుత్వం బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ చేపట్టింది. పీ–4లో దాదాపు 13 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించింది. మార్గదర్శులుగా 1.40 లక్షల మంది పారిశ్రామిక వేత్తలు, ప్రవాసాంధ్రులు ముందుకొచ్చారు. పీ4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించడంతో భావోద్వేగానికి గురైన కృష్ణా జిల్లా వాసి పావని కంటతడిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. " డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తుపెట్టుకుంటుంది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక కార్యక్రమాలు చేశాను. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన, శ్రమదానం వంటి కార్యక్రమాలు చేశాం. పచ్చదనం–పరిశుభ్రత, నీరు–మీరు వంటి అనేక కార్యక్రమాలు చేశాం. పేదరిక నిర్మూలన ఇప్పటిది కాదు.. ఎన్టీఆర్ సిద్ధాంతమిది. ఆనాడు వెలుగు కార్యక్రమం తీసుకొచ్చాం. దీని ముఖ్య ఉద్దేశం పేదరిక నిర్మూలన. ఆర్థిక సంస్కరణ వల్ల సంపద సృష్టించడం చాలా సులభమైంది. భూమిపై ఎవరూ శాశ్వతం కాదు.. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మనుషులుగా బతకాలి.. చనిపోయాక కూడా మనల్ని గుర్తుపెట్టుకునేలా పనులు చేయాలి. మానవత్వంతో మంచి సమాజం కోసం పనిచేయాలని కోరుతున్నా. మార్గదర్శుల చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి. పీ4 కార్యక్రమం కింద దత్తత తీసుకోవడం స్వచ్ఛందమే. దీనిలో ఎలాంటి ఒత్తిడి లేదు. 15లక్షల టార్గెట్‌ను త్వరలోనే చేరుకుంటాం." అని సీఎం అన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సౌదీ అరేబియాకు చెందిన పలువురు తెలుగువాళ్లు ముందుకొచ్చారు. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు చంద్రబాబు తెలిపారు. దత్తతకు సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు ఆయన అందజేశారు.

## సింధు జలాల ఒప్పందం: నెహ్రూపై మరోసారి విరుచుకుపడ్డ ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

**నెహ్రూను నిందించడం అలవాటుగా మారింది: ప్రియాంక**

ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే పదేపదే నెహ్రూను నిందిస్తోందని ఆమె విమర్శించారు. "గతాన్ని పదేపదే తవ్వడం మానేసి, వర్తమానంలో జరుగుతున్న విషయా లపై సమాధానం చెప్పాలి. ఓట్ల దొంగతనం ఆరోపణ లపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రజలకు జవాబు దారీగా ఉండాలి" అని పార్లమెంట్ వెలుపల మీడియా తో మాట్లాడుతూ ప్రియాంక డిమాండ్ చేశారు.

## నందమూరి పద్మజ భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళి



హైదరాబాద్: నందమూరి పద్మజ భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ అనారోగ్యంతో బాధపడుతూ ఇవాళ ఉదయం కన్నుమూశారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని జయకృష్ణ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు.. పద్మజ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. "మా పెళ్లి విషయంలో జయకృష్ణ, పద్మజ పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకున్నారు. ఇంట్లో అందరూ యంగ్‌స్టర్స్‌గా ఉంటే మా అత్తగారి తర్వాత ఆవిడే కుటుంబ పెద్దగా అందరితో కలుపుగోలుగా ఉండేవారు. అనారోగ్యంతో ఆమె మృతి చెందడం చాలా బాధేస్తోంది. అందరికంటే జయకృష్ణ గారికి తీరని లోటు. ఎన్టీఆర్ కుటుంబంలో మొదట నాకు పరిచయం జయకృష్ణగారితోనే. నేను సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడు.. ఎగ్జిబిటర్‌గా ఆయన నా దగ్గరికి వచ్చే వారు. ఆ తర్వాత ఎన్టీఆర్ గారిని కలవడం.. అవన్నీ జరిగాయి. అన్ని విషయాలు ముందుండి ఆలోచించింది జయకృష్ణే. ఆయన కుటుంబానికి అందరం అండగా ఉంటాం" అని చంద్రబాబు తెలిపారు. పద్మజ.. దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు సోదరి.

## అమరావతి జోలికొస్తే పాతాళానికి తొక్కుతాం

### జగన్‌కు కొలికపూడి వార్నింగ్



అమరావతి:వైసీపీ అధినేత జగన్ అమరావతిపై ఉద్దేశపూర్వకంగా విషపు ప్రచారం చేయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మండిపడ్డారు. ఇప్పుడే పుట్టిన పసికూన లాంటి అమరావతిని నాశనం చేయాలని చూస్తే, రైతులు ఉద్యమించి జగన్‌ను పాతాళంలోకి తొక్కేస్తారని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అమరావతి మునిగిపోయిందంటూ జగన్ తన మీడియా ద్వారా అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. "400 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్ నగరమే చిన్నపాటి వర్షానికి అతలాకుతలం అవుతోంది. అలాంటిది, కొత్తగా నిర్మిస్తున్న అమరావతి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్న జగన్ ఇల్లు మునిగిందా?" అని కొలికపూడి సూటిగా ప్రశ్నించారు. అమరావతి అంశంపై చర్చకు తాను సిద్ధమని, జగన్ లేదా వైసీపీ నుంచి ఎవరైనా రావొచ్చని ఆయన సవాల్ విసిరారు. గతంలో చంద్రబాబు ముందుచూపుతో నిర్మించిన కొండవీటి వాగు ద్వారానే వరద నీరు నదిలోకి వెళుతోందన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అంతేకాకుండా, 2019లో వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణే రాయపూడిలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించిన విషయాన్ని జగన్ మరిచిపోయారా అని నిలదీశారు. ప్రకృతి విపత్తులు ఎక్కడైనా సంభవిస్తాయని, ముంబై, జమ్మూ కశ్మీర్ వరదలే ఇందుకు నిదర్శనమని అన్నారు. మరోవైపు, కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు బస్టాండ్ నుంచి విజయవాడ వెళుతున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మహిళా ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం వల్ల తిరువూరు నుంచి విజయవాడకు రానుపోను రూ. 240 ఆదా అవుతున్నాయని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వైద్యం, చదువుల కోసం తరచూ విజయవాడకు వెళ్లే తమకు ఈ పథకం ఎంతో లబ్ధి చేకూరుస్తోందని వారు ఎమ్మెల్యేకు వివరించారు.

## విష ప్రచారాలు ఆపాలి

### జగన్‌కు మంత్రి నారాయణ సూచన



అమరావతి: రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని రాష్ట్ర మంత్రి నారాయణ హితవు పలికారు. అమరావతి మునిగిపోతోందంటూ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఆయన, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడవద్దని సూచించారు. కొండవీటి వాగు పరిసరాల్లో నీరు నిలిచిపోయిన నీరుకొండ ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి, సమస్యకు గల కారణాలను మీడియాకు వివరించారు. పశ్చిమ బైపాస్ రహదారిపై వంతెన నిర్మాణ సమయంలో తొలగించిన మట్టిని వాగు ప్రవాహానికి అడ్డంగా వదిలేయడమే ప్రస్తుత పరిస్థితికి కారణమని మంత్రి స్పష్టం చేశారు. "నిర్మాణ పనులు జరిగేటప్పుడు వర్షం పడితే గుంతల్లోకి నీళ్లు చేరడం సహజం. అంతమాత్రానికే ఐకానిక్ భవనాలు మునిగిపోయాయని ప్రచారం చేయడం సరికాదు" అని అన్నారు. కేవలం రెండు గ్రామాల పరిధిలోని పొలాల్లోకి మాత్రమే నీరు చేరిందని, మిగిలిన గ్రామాల్లో వర్షం పడిన కొద్ది గంటల్లోనే నీరు వెళ్లిపోయిందని తెలిపారు. కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకంగా ఉన్న మట్టిని తక్షణమే తొలగించాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. వైసీపీ నేతలు ఇలాగే విష ప్రచారాలు కొనసాగిస్తే, వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు గెలిచిన 11 స్థానాలు కూడా దక్కవని నారాయణ హెచ్చరించారు. "రాజధాని మునిగిపోతుందని ఆరోపించే వారు ఇక్కడికి వచ్చి వాస్తవ పరిస్థితిని చూడాలి. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించరు" అని ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలకు అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టం

### శ్రీకాంత్ పెరోల్ రద్దు చేసి తిరిగి జైలులో పెట్టాం దానిపై విచారణ జరుగుతోంది: రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత



అమరావతి,19 ఆగష్టు:సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి అభద్రతా భావానికి గురిచేసే వారిపై ఇకపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనుందని దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్టు రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పధకాలను చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడమే గాక అభద్రతా భావానికి గురి చేస్తున్నారని ఇకపై అలాంటి దుష్ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని స్పష్టం చేశారు. అంతేగాక ప్రత్యేకంగా ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసి వాస్తవాలేమిటో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అమరావతి మునిగిపోయిందని విజయవాడ ప్రకాశం బ్యారేజి గేట్లు పనిచేయడం లేదని పలు అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన ప్రసారం చేస్తూ ప్రభుత్వంపై మూకుమ్మడి దాడి చేస్తున్నారని ఇకపై అలాంటి తప్పుడు వార్తల ప్రసారాలను సమర్ధవంతంగా తిప్పకొట్టడం తోపాటు అందుకు కారకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి అనిత స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ విజయవంగా అమలు చేయడంతో ప్రతిపక్షపార్టీ తట్టులేక పోతోందని అందుకే సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారాన్ని చేస్తోందని హోం మంత్రి అనిత విమర్శించారు. ఇది ఆపార్టీకి వారసత్వంగా వచ్చిన సమస్యగా ఉందని ఆమె ఎద్దవా చేశారు. ఒక్క ఆగష్టు నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, నేతన్నలకు, నాయి బ్రాహ్మణులకు 200 వరకూ ఉచిత విద్యుత్, స్త్రీశక్తి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిచండం జరిగిందని అన్నారు. నాలుగు రోజుల్లో సుమారు 20 లక్షల మందికి పైగా మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించి సుమారు 20 కోట్ల రూ.ల వరకూ లబ్ది పొందారని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే ఎపి బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసే విధంగా ప్రతిపక్ష వైసిపి వారి అనుబంధ మీడియా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు. ఎపి బ్రాండ్ ఇమేజ్ గురించి మాట్లాడాలంటే ముందుగా గుర్తువచ్చేది సియం చంద్రబాబు నాయుడేనని అలాంటి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడమేమిటన్నారు. అమరావతిపై లేనిపోని రాతలు రాసేవారిపై కేసులు పెడతామని ఆనాడు రఘురామ కృష్ణ రాజుపై కాదు ఈనాడు మీరు పెడుతున్న తప్పుడు పోస్టులపై రాజద్రోహం కేసులు పెట్టాలని అన్నారు. ఇకపై ఇలాంటి తప్పుడు పోస్టులు పెట్టవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సియం స్పష్టం చేశారని మంత్రి అనిత పునరుద్ఘాటించారు. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో చంద్రబాబుకు బాగా తెలుసని అలాంటి శక్తులపై ఉక్కుపాదం మోపుతామని శాంతిభద్రతల విషయంలో రాజీలేదు హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. శ్రీకాంత్ అనే వ్యక్తి పెరోల్ రద్దు చేశాం–ప్రస్తుతం జీవితఖైదు అనుభవిస్తున్నాడు:మంత్రి అనిత పెరోల్ రావడం వెనుక ఏముంది ఎవరున్నారనే దానిపై పూర్తిగా విచారణ జరుపుతున్నామని ఈసంఘటనలో ఎవరున్నా వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. శ్రీకాంత్ విషయంలో ఎస్కార్ట్ సిబ్బందిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రిమినల్ రికార్డు ఉన్న వ్యక్తికి పెరోల్ వచ్చిందని జైలు అధికారి చెప్పారని వెంటనే అతని పెరోల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపామని అన్నారు. ఈఘటనలో పోలీస్ అధికారులు ఎవరున్నా వారిపై కూడా విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అరుణ అనే మహిళ దిశా ఫౌండేషన్ కు సెల్ఫ్ డిక్లేర్డ్ సెక్రటరీ అని ఆమె నుంచి హోంశాఖ పేషీకి ఫోన్ వచ్చిందని దానిపై కూడా దర్యాప్తు చేస్తున్నామని ఆమె గురించి ఆమె వెనుకున్న వారి గురించి ఆరా తీస్తున్నాని తెలిపారు.

## క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎమ్మెల్యే అయినా..


## కఠిన చర్యలు తప్పవ్: పల్లా శ్రీనివాసరావు



అమరావతి: గాడి తప్పిన ఎమ్మెల్యేల చర్యలను తెదేపా చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. అనంతపురం అర్బన్ తెదేపాలో వర్గపోరు నేపథ్యంలో మీడియాతో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎమ్మెల్యే అయినా.. ఇంకొకరైనా పార్టీ ఉపేక్షించదన్నారు. కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనకడుగు వేయబోమని పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. "ఎమ్మెల్యేల వ్యవహార శైలిని సీఎం చంద్రబాబు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. పార్టీకి నష్టం కలిగించేవిధంగా ఉంటే ఎందుకు ఉపేక్షించాలి? కొన్ని సందర్భాల్లో ఫేక్ వీడియోలతో ఎమ్మెల్యేలపై కుట్ర జరుగుతోంది. ఇలాంటి వ్యవహారాల నేపథ్యంలో వారు కూడా అప్రమత్తంగా ఉండాలి" అని పల్లా శ్రీనివాసరావు అన్నారు. అనంతపురం అర్బన్ తెదేపా గ్రూపు రాజకీయాలపై అధిష్ఠానం దృష్టిసారించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వైఖరిపై సీఎం చంద్రబాబు ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి మధ్య కొనసాగుతున్న పంచాయితీ తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వద్దకు చేరింది. ఇరువర్గాల నుంచి వివరణ తీసుకుని అధిష్ఠానానికి నివేదిస్తామని ఆయన తెలిపారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# పట్టణంలో అక్రమ ఆ...ప..రేషన్




- బాపట్ల రైల్వే స్టేషన్ కి కూత వేటు దూరంలో ఉన్న రైస్ మిల్లులో వందల బస్తాల అక్రమ రేషన్....
- బాపట్ల, కర్లపాలెం, పిట్టలవారిపాలెం మండలాల నుండి అక్రమ రేషన్ తరలింపు...
- సివిల్ సప్లైస్ అధికారులకు సమాచారం అందినా.....
- తనిఖీలు నిల్.... మామ్ముళ్లు ఫుల్ అంటున్న ప్రజలు...
- సంబంధిత అధికారుల తీరుపై ఆగ్రహంవ్యక్తం చేస్తున్న ప్రజలు...




**రాయల్ జర్నలిజం(బాపట్ల ప్రత్యేక ప్రతినిధి) ఆగష్టు 19 :** బాపట్ల జిల్లా కేంద్రంలో ఓ రైస్ మిల్లులో అక్రమ రేషన్ దందా యదేచ్ఛగా నడుస్తున్న వైనమిది. బాపట్ల రూరల్ ప్రాంతాల నుంచి రేషన్ బియ్యం మొత్తం రైల్వే స్టేషన్ కు కూత వేటు దూరంలో ఉన్న రైస్ మిల్లుకు చేరుతుంది. ఒకటో తేదీ మొదలుకొని నేటికీ బాపట్ల రూరల్, కాకుమాను, ప్రత్తిపాడు ప్రాంతాల నుండి టన్నులో అక్రమ రేషన్ తరలిస్తున్నారు. ఈ అక్రమ రేషన్ దందా ఏ రేంజ్ లో జరుగుతుందో ఇట్టే అర్థమవుతుంది.

**అధికారులకు పక్కా సమాచారం అందించినా తనిఖీలు శూన్యం...**

రైల్వే స్టేషన్ కి అతి చేరువలో ఉన్న ఓ రైస్ మిల్లులో అక్రమ రేషన్ బియ్యం వందల బస్తాలున్నాయని అధికారులకు సమాచారం అందించినా ఫలితం మాత్రం శూన్యం. సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే అనేక అనుమానలకు తావిస్తుందని చర్చమొదలైంది. జరుగుతున్న అక్రమ రేషన్ ఉందపై పక్కా సమాచారం సివిల్ సప్లైస్ అధికారులకు తెలియజేసినా తనిఖీలు నిర్వహించకుండా ఇంకా నేను తిరిగి ఎక్కడ తనికీలు నిర్వహించామంటారు... మా క్రింది స్థాయి అధికారిని పంపుతానులే అంటూ ఎంతో అస్పహనంతో బదులిచ్చారు ఆ అధికారి. తనికీలు నిర్వహించడం పట్ల అలసత్వం వహించడం వెనుక ఆమ్మామ్యాలు తమ జేబులో నింపుకున్నారా..? అనే అనుమానాలకు బలం చేకూరుతు0ది.

**బాపట్ల, కర్లపాలెం, పిట్టలవారిపాలెం మండలాలే టార్గెట్.....**

బాపట్ల పట్టణ పరిధిలో ఆ రైస్ మిల్లు యజమాని రూరల్ ప్రాంత డీలర్లతో కుమ్మక్కై రేషన్ దందాను నడిపిస్తున్నారని టాక్ వినిపిస్తుంది. అర్ధరాత్రి 12గంటలు దాటితే చాలు రేషన్ తరలింపు జోరు పెరుగుతుంది. రోజుకో మండలం చొప్పున ఒకటో తేదీ మొదలుకుని 20తారీఖు వరకు ఈ అక్రమ రేషన్ ను అద్దు-అదుపు లేకుండా తరలిస్తున్నారన్న ప్రచారం జోరుగానే వినిపిస్తుంది. నియోజకవర్గం లో జరుగతున్న అక్రమ రేషన్ రాక్షసుల తీరు అధికారుల అలసత్వం/ చేతివాటం పై కథనం మరో సంచికలో....



# సృజనాత్మక ఆలోచనలకు రైజ్ ఫర్ యూ

## విద్యార్థులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ:విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలు మెరుగుపరచుకు నేందుకు, సరికొత్త సృజనాత్మక ఆలోచనలతో ప్రాజెక్టుల రూపకల్పనకు హెచ్‌సీఎల్ సంస్థ రైజ్ ఫర్ యూ ) కార్యక్రమం దోహదపడుతుందని.. ఔత్సాహికులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.మంగళవారం కలెక్టర్ డా. జి.లక్ష్మీశను హెచ్‌సీఎల్ సంస్థ ప్రతినిధులు కలిశారు. రైజ్ ఫర్ యూ కార్యక్రమానికి సంబంధించిన విశిష్టతను వివరించారు. 40 రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ ఫైనలియర్ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ కోసం కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో ( 9849465427) సంప్రదించవచ్చన్నారు. ఇదేవిధంగా ఈ నెల 12న ఎన్టీఆర్ వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో శాండ్ స్పేస్ టెక్నాలజీకు ఎంపికైన అభ్యర్థులు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. కార్యక్రమంలో వికాస పీడీ కె.లచ్చారావు, మేనేజర్ వంశీ తదితరులు .

# "ప్రగతి బాపట్ల ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 19: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం కార్యక్రమము మంగళవారం "ప్రగతి బాపట్ల ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సభ్యులు అందరు కలసి వెళ్ళి స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందుగల రోగులకు మరియు బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్ నందు ఫోటోగ్రఫీ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి ఎం.సుధాకర్ అధ్యక్షత వ్యవహరించారు ముఖ్య అతిథి గా బాపట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు, గౌరవ అతిథి గా బాపట్ల మండల తహసిల్దార్ సలీమా, జిల్లా రైస్ మిల్లర్స్



అసోసియేషన్ ప్రెసిడెంట్ బాబు, రోటరీ ప్రెసిడెంట్ మరియు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెజండ్ల శ్రీనివాసరావు, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ జ్యోతి స్టూడియో కృష్ణ, రాజా డిజిటల్ స్టూడియో కృష్ణ తదితర వీడియో ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా జరిగిన పోటీలో ప్రథమ బహుమతి గా సూర్యలంక బీచ్ ఫోగ్రాఫర్ వీరబాబు, రెండవ బహుమతిగా రాజు స్టూడియో నాగరాజు, మూడవ బహుమతి గా కర్లపాలెం నిరంజన్ కుమార్ గెలుచుకున్నారు. అసోసియేషన్ భవనము ఏర్పాటుచేసుకోనుటకై అవసరమైన స్థలం కొరకు అసోసియేషన్ సభ్యులు తహసిల్దార్ సలీమాకు వినతి పత్రం అందించారు, తహసిల్దార్ సలీమా మరియు పట్టణ సి.ఐ రాంబాబు కలిసి ఛాయాచిత్రాలు తీసిన ఫై.వి.ఎస్ నాగరాజు మరియు ఏడుకొండలు ను అభినందించారు. ఈ కార్యక్రములో ప్రధాన కార్యదర్శి బి.ఎం జయరావు, వైస్ ప్రెసిడెంట్ మల్లేశ్వరరెడ్డి, జాయింట్ సెక్రటరీ వెంకటరావు, కోశాధికారి ఏడుకొండలు మాజీ ప్రెసిడెంట్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

# ఏరియా వైద్యశాల లో సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## బాపట్ల ఏరియా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ సిద్ధార్థ

రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 19: బాపట్ల నియోజకవర్గ ఏరియా వైద్యశాల దిన దినము మెరుగైన సేవలను అందిస్తూ, నిరుపేదల కుటుంబాల లో వెలుగులు నింపేందుకు నిత్యం కృషి చేయడం హర్షించదగిన విషయం. బాపట్ల జిల్లా కేంద్రంగా బాపట్ల ఉండడం పై అత్యవసర కేసులని కూడా ఏరియా వైద్యశాలకు రావడం పరిపాటిగా మారిపోయిన వైనం నెలకొంది. అత్యవసర సేవలలో భాగంగా హార్ట్ స్ట్రోక్ బాధితులకు ప్రథమ చికిత్సలో అందించవలసిన ఇంజక్షన్ టెన్నిక్ టేప్లస్ ద్వారా 51 మంది ప్రాణాలను కాపాడినట్లు ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏరియా వైద్యశాల యందు ఆపరేషన్ థియేటర్ ను ఆధునికరించడం, వైద్యశాల మొత్తం సాంకేతిక పరిధిలోకి తీసుకురావడం, ఐసీయూ వార్డును ఏర్పాటుచేసి మెరుగైన వైద్య సేవలను అందించడం జరిగింది. దానిలో భాగంగానే చిన్నారుల విభాగమునందు ఇంక్యూబేటర్లను ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబాలకు, గర్భిణులకు భరోసాగా నిలిచారు. గర్భిణీ స్త్రీలు కూడా గర్భ మాసాలు పూర్తయ్యే చివరి దశ వరకు ఏరియా వైద్యశాల పై నమ్మకాలు లేక నవ మాసాలు ప్రైవేటు హాస్పిటల్స్ లో వైద్య సేవలను పొందుకుంటున్నారు. కానీ నేడు బాపట్ల ఏరియా



వైద్యశాల సేవలను గమనించిన బాపట్ల జిల్లా పలు ప్రాంతాల నుంచి వందల మంది గర్భిణీలు గర్భం దాల్చిన నాటి నుండి డెలివరీ అయ్యేంతవరకు కూడా ఏరియా వైద్యశాల గైనకాలజిస్టుల సూచన సలహా మేరకు వైద్య సేవలను పొందడం హర్షించదగిన విషయం. గతంలో ఆధునిక సాంకేతిక సౌకర్యము లేకపోవడం, మత్తు డాక్టర్లు అందుబాటులో ఉండకపోవడం, ఎమర్జెన్సీ వార్డులో వైద్య సేవలు అందించే డాక్టర్లు కొదువుగా ఉండడం వలన కొన్ని సంఘటనలు లో ప్రమాద భరిత బాధితులు ప్రాణాలు విడిచేవారు కానీ, నేడు ఆ పరిస్థితి లేకపోవడం పై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 19: బాపట్ల పురపాలక సంఘం పరిధిలో ని పలు వార్డు ల నందు మంగళవారం, ఉదయం మున్సిపల్ కమిషనర్ శ్రీ. జి రఘునాథ రెడ్డి పర్యటించారు. పురపాలక సంఘం కార్యాలయం నందు సచివాలయ పారిశుధ్య మరియు పర్యావరణ కార్యదర్శుల రోజువారి పనితీరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వార్డుల నందు చేపడుతున్న రోజు వారి పారిశుధ్యం గురించి కొన్ని సూచనలు చేశారు.వర్ష భావ పరిస్థితుల దృష్ట్యా వార్డులలో ఎక్కడ కూడాను వర్షపు నీరు నిలిచి ఉండటానికి వీలులేదని దానికి తగ్గ చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. గృహ సముదాయాల మధ్య గల కాళీ స్థలము లను గుర్తించి సదర యజమానులకు నోటీసులు జారీ చేసి పిచ్చి మొక్కలు పెరగకుండా, వర్షపు నీరు నిలిచి ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.నీరు నిలిచియున్న స్థలం ల నందు ఆయిల్ బాల్స్ ను ఉంచి యాంటీ లార్వాల్ పిచికారి చేపట్టాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు.అనంతరం 3 వ వార్డు పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఎక్కువగా నిరుపేద కుటుంబాలకు చెందిన వారు అవడం గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన P4 బంగారు కుటుంబాల దత్తత ద్వారా ఆయనే ఒక ట్యూషన్ టీచర్ ను పెట్టి తన సొంత నగదు ఇచ్చి విద్యార్థులకు ట్యూషన్ ఏర్పాటు చేసే విషయమై చర్చించారు. 11వ వార్డు ఇందిరానగర్ నందు గృహ సముదాయాలు మధ్య చేరిన నీటిని కచ్చా కాలువ ద్వారా డ్రైనేజీలోకి మళ్ళించే దానిని దగ్గరుండి పర్యవేక్షించారు. గడియార స్తంభం వద్ద గల స్థలం ఖాళీగా ఉండి అపరిశుభ్రంగా ఉండడం ద్వారా అసాంఘిక కార్యక్రమాలు జరుగు చున్న దృష్ట్యా సదరు స్థలాన్ని దగ్గరుండి బాగు చేయించారు.ఈ కార్యక్రమం లో సచివాలయ పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా కోర్టు ఉద్యోగాల పరీక్షలు 3 వ అదనపు జిల్లా జడ్జి జి. ఆనంది

కాకినాడఆగస్టు 19 : కోర్టు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు పారదర్శకంగా ఆన్లైన్ పరీక్ష ఉంటుందని కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి జి ఆనంది ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి మూడు రోజులపాటు కాకినాడ ,రాజమండ్రి, అమలాపురం కేంద్రాల్లో కోర్టు ఉద్యోగులకు పరీక్ష ఆన్లైన్ విధానంలో జరుగుతుందని మెరిట్ ఆధారంగా సిబ్బంది ఎంపిక జరుగుతుందన్నారు. అటెండర్ పిఎస్ ఎగ్జామినర్ ఫీల్డ్ అసిస్టెంట్ తదితర ఉద్యోగాల భర్తీకి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులందరూ దళారులను నమ్మవద్దని సూచించారు. ఎవరికీ ఎటువంటి డబ్బులు ఇవ్వవద్దని దరఖాస్తుదారులు గుర్తించాలని తెలిపారు. హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని స్వయంగా ఆన్లైన్ విధానంలో పరీక్షలు హాజరవ్వాలని తెలిపారు. ఉదయం 7:30 నిమిషాలకు, 11:30 నిమిషాలకు, మధ్యాహ్నం 2:30 నిమిషాలకు మూడు షిఫ్ట్ లో పరీక్షలు జరుగుతాయన్నారు. మెరిట్ ఉన్నవారికి సెలక్షన్ పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుందని 3 వ అదనపు జిల్లా జడ్జి తెలిపారు.

## ఘనంగా ప్రజా సేవకుడు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జన్మదిన వేడుకలు

కాకినాడ ఆగస్టు 19 : రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారి జన్మదిన వేడుకలు మంగళవారం ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన తనియుడు శ్రీ సూర్య సానా హాజరయ్యారు. ముందుగా సర్వమత ప్రార్థనలు నిర్వహించి సానా సతీష్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాల ని సర్వమత పెద్దలు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆశ్రయ జిల్లా వికలాంగుల సమాఖ్యకు చెందిన సుమారు 500 మంది విభిన్న ప్రతిభావంతులకు రేషన్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ, "సానా సతీష్ బాబు జన్మదినాన్ని పేద ప్రజలకు సేవ చేసే విధంగా పలు సేవా కార్యక్రమాలకు అంకితం చేయడం జరిగిందన్నారు.. ఉదయం నుంచే ఆయన అభిమానులు, కార్యకర్తలు వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు" అని తెలిపారు. పేద విద్యార్థులకు నోటుబుక్స్, మహిళలకు కొత్త వస్త్రాలు, రేషన్ కిట్లు, దుప్పట్లు పంపిణీ చేస్తూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందజేశారని అన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, ప్రజలు హాజరై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు. "సానా సతీష్ బాబు నాయకుడిగా కాకుండా ప్రజలకు సేవకుడిగా నిలుస్తున్నారు. జిల్లాలోని సమస్యలను పార్లమెంట్లో గళం వినిపించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు" అని ఆయన అన్నారు. అనంతరం కార్యాలయం వద్ద భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరిగెళ్ళ శ్రీనివాస్ బున్ని, నులుకుర్తి వెంకటేశ్వరరావు, చింతపల్లి అర్జున్, న్యూటన్ ఆనంద్ పెంకె శ్రీనివాస్ బాబా, వి.య్. దాసు, నెక్కంటి శ్రీనివాస్, చీకట్ల వెంకటేష్, గింజల శ్రీనివాస్, డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు, ఏటుకూరు నాగమణి, నీలకంఠ,బీజేపీ నాయకులు వై. మాలకొండయ్య, డా. అడ్డాల సత్యనారాయణ, గంజి గోపి, బొబ్బిల గోవిందు, కాకరపల్లి చలపతిరావు, సీతయ్యదొర , లీల ప్రశాంతి, దేవ్ వెంకన్న,టిడిపి బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర నాయకులు బావిడిపార్టీ శ్రీకృష్ణ, ప్రతిపాడు అధ్యక్షులు హనుమంతు ప్రసాద్, వెంకటరమణ, రామచంద్రపురం అధ్యక్షుడు రామచంద్రరావు, ,సంజయ్ నగర్ నుండి రాయుడు దుర్గ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు.

## ఘనంగా బ్రహ్మశ్రీ షణ్ముఖ శర్మ చే సనాతన ధర్మం శాశ్వత న్యాయం

**2 వ రోజు ప్రవచనములు**



కాకినాడ సిటీ ఆగస్టు 19 : కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక సూర్య కళామందిర్ నందు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ చే సనాతన ధర్మం శాశ్వత న్యాయం కోసం ప్రతి హిందువుడు కి ప్రత్యేకంగా అనుభవం అవసరం వచ్చింది అయినా సరే ప్రతి ఒక్కరూ నా ప్రవచనం ద్వారా ఇంకా అనుభూతి పొందుతారని ప్రతి ఒక్కరూ హిందూ మతాన్ని ప్రేమించాలని మరియు ఆరాధించాలని ప్రతి హిందూ భక్తుడు ఉడతా భక్తి గా ఇలా చేయడం ఎంతో ఆవశ్యకత ఏర్పడిందని ఇప్పుడున్న పరిస్థితుల్లో అందరూ మేల్కొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పేపకాయల రామకృష్ణ మరియు సరస్వతీ గ్రామసభ కార్యవర్గం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నానాజీ ని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి వాసంశెట్టి శుభాష్



కాకినాడఆగస్టు 19 :కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ కాకినాడ గోడారిగుంటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కి పుష్ప గుచ్ఛ%శీ% అందించి, దుస్సాలువ కప్పి ఘనంగా స్వాగతం పలికి అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకున్నారు...

## ఎస్సీ యువతకు నైపుణ్యాల శిక్షణ, ఉపాధి కల్పనలకు..

## ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ కు 341 కోట్ల రూపాయలు నిధులు కేటాయించినది

కాకినాడఆగస్టు 19 : మంగళవారం కాకినాడ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర మాల వెల్ఫేర్ కార్పోరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్ ఉదయం ఎస్.సి కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతోను, ఎస్సీ మాల సంక్షేమ సంఘాలు, యువజన సంఘాలతో సమావేశమై తమ కార్పొరేషన్ ద్వారా చేపట్టవలసిన కార్యాచరణలపై చర్చించి, సూచనలు, సలహాలు స్వీకరించారు. అనంతరం మద్యాహ్నం మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాల వెల్ఫేర్ కార్పోరేషన్ అమలు చేస్తున్న కార్యక్రమాలు, భావి ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 5 ఏళ్ల పాటు ఎస్సీ యువతకు ఒక్క ఉపాధి కార్యక్రమం కూడా అమలు చేయకుండా ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఎస్సీ కార్పొరేషన్ కు నూతన ఉత్తేజం, జవసత్వాలను తిరిగి కల్పిస్తోందని, ఇందులో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ కు 341 కోట్లు నిధులు కేటాయించిదని



తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో ఈ సంవత్సరం 26,200 మందికి ఉపాధి రుణాలు కల్పించే ప్రణాళిక అమలు జరుగుతోందన్నారు. అలాగే ఎస్సీ యువతకు నైపుణ్యాల శిక్షణ, అభివృద్ధి లక్ష్యంగా నాక్ సంస్థ ఆద్వర్యంలో 3 కోట్ల నిధులతో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను కార్పొరేషన్ నిర్వహిస్తోందన్నారు. ముఖ్యంగా ఎస్సీ యువతలో ఆర్థిక అక్షరాస్యతను , ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ను పెంపొందించి, 2047 నాటికి ఎస్సీ కుటుంబాలలో ప్రతి ఇంటి నుండి ఒక వ్యాపార వేత్త, పారిశ్రామిక వేత్త ఉండేలా కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఎన్.ఎస్.ఎఫ్.డి.సి, ఎన్.ఎస్.కె.ఎఫ్.డిసి ఆర్థిక సహాయ కార్యక్రమాలను త్వరలో పునరుద్ధరిస్తామన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఎస్సీ మాల యువత, పెద్దలతో నిర్వహించిన మీటింగ్ ద్వారా వారి అవసరాలు, ఆకాంక్షలను తెలుసుకున్నామని, వాటిని ప్రభుత్వం దృష్టికి సమర్పించి, అవసరమైన కార్యచరణలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని వనరులు ఆధారంగా ఎస్సీ మాలల ఆర్థిక ప్రగతికి లోకలైజ్డ్ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తామని చైర్మన్ విజయకుమార్ తెలియజేశారు. అలాగే కార్పొరేషన్ అమలు చేస్తున్న ఉపాధి, శిక్షణా కార్యక్రమాలను మాల యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాల వెల్ఫేర్ కార్పొరేషన్ డైరక్టర్లు దానం లాజర్ బాబు, కొల్లాబత్తుల అప్పారావు, చెల్లు అశోక్, మద్దా మణి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్, జె.సత్యవతి పాల్గొన్నారు.

## పటవల పంచాయతీ త్రాగునీరు సమస్య పరిష్కారం కోసం చర్యలు : దాట్ల



తాళ్లరేవుఆగస్టు 19 : తాళ్ళరేవు మండలం పటవల పంచాయతీ లో త్రాగునీరు సమస్య ను ప్రజలు శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు దృష్టి కి తెలియజేశారు, సమస్య పరిష్కారం కు సంబంధించి చేపట్టవలసిన చర్యలు గురించి ఆర్ డబ్ల్యూ యస్ అధికారి సుకీర్తీ ని అడిగి తెలుసుకున్నారు, పనులు నిమిత్తం టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ పని చేయడం లేదని, వేవమరం స్కిమ్ సిబ్బంది పనితీరు కూడా బాలేదని తెలుసుకున్న శాసనసభ్యులు పై అధికారుల దృష్టికి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ భజన సత్తిబాబు, కస్తూరి, వీరబాబు, కాశీ, పినపోతు శ్రీను, సంగాని రాము, కాదా శ్రీను, శివసాయి, రెడ్డి సుబ్రహ్మణ్యం, గోపాల్, శ్రీను, అరుణకుమార్, కృష్ణ, ఆర్.వీరబాబు.తదితరులు పాల్గొన్నారు.

## సేవ జీవిత ఆశయంకావాలి : డాక్టర్ చప్పిడి



కాకినాడ ఆగస్టు 19 సేవను జీవిత ఆశయంగా చేసుకుంటే మంచిదని మనం సంపాదించిన దాంట్లో ఎంతో కొంత మానవ సేవకు వినియోగిస్తే జన్మ సార్థకం అవుతుందని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు రాజ్యసభ ఎంపీ శ్రీ సానా సతీష్ బాబు జన్మదిన పురస్కరించుకొని ఎందరు పాలెం గ్రామంలో కొప్పిశెట్టి నాగబాబు ఆధ్వర్యంలో జన్మదిన శివ కేకును కట్ చేసి ఉచిత వైద్య శిబిరము ప్రారంభించడం జరిగింది ఈ శిబిరంలో సుమారు 120 మందికి రక్తపోటు మధుమేహ పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరిగింది అలాగే ఇంద్ర పాలెం ఎలిమెంటరీ స్కూల్లో పిల్లలు అందరికీ పండ్లు బిస్కెట్స్ చాక్లెట్స్ పంపిణీ చేయడం జరిగింది . అదేవిధంగా ఇంద్రపాలెంలో ఉన్న అమ్మ వృద్ధుల ఆశ్రమంలో కూడా పండ్లు పంపిణీ చేయడం జరిగింది . సానా సతీష్ బాబు మరిన్ని ఉన్నత పదవులు చేయాలని పేదవారికి అండగా నిలవాలని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి ఆకాంక్షి%శీ%చారు కొప్పి శెట్టి నాగబాబు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో సాన సతీష్ ఉంటున్నారని చెప్పారు కార్యక్రమంలో చెల్లుబోయిన ప్రకాష్ నాగరాజు శ్రీరాములు స్వామి నగర్ మాజీ ఎంపిటిసి కొండా వినాయక సాయి రాయుడు శ్రీను కాళ్ల శ్రీను తదితరులు పాల్గొని జయప్రదం చేశారు

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు ను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే చినరాజప్ప తదితరులు




కాకినాడ ఆగస్టు 19 : స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దాపురంలో పర్యటించే అవకాశం ఉన్నందున మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రెవిన్యూ పోలీస్, మున్సిపల్ కార్పొరేషన్, రోడ్డు భవనాలు, పోలీస్ తదితర శాఖల అధికారులతో హెలిప్యాడ్, ప్రజా వేదిక, ఇతర కార్యక్రమాలకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. తొలుత సామర్లకోట ఆంజనేయ స్వామి గ్రామ వద్ద ఉన్న పూర్ణ కళ్యాణమండపం, పెద్దాపురం – జి.రాగంపేట రోడ్డులోని హెలిప్యాడ్, హెలిప్యాడ్ కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, మరిడమ్మ గుడి వద్ద ఉన్న చెరువు, మెట్టేవారి కల్యాణ మండపం ఇతర ప్రదేశాలను ఆయన జిల్లా స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దాపురం రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం చేరుకుని జిల్లాస్థాయి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 23న స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దాపురంలో పర్యటించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ పర్యటన అధికారకంగా ఖరారు కాలేదని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో అనువైన ప్రదేశాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాటులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, డీఆర్వో వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ జీ.కాంత్తు, పీసీబీ ఈఈ శంకర్రావు, డీపీవో వి.రవికుమార్ సీపీవో పీ త్రినాథ్, ఐ అండ్ పీఆర్ డీడీ డి.నాగార్జున ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్.. తప్పిన ప్రమాదం



హైదరాబాద్: అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత ప్రజల్లో విమానాయానం అంటే ఒకరకమైన భయం నెలకొంది. ఈ ఘటన తర్వాత పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తి.. ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయ్యాయి. ఇక తాజాగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. , హైదరాబాద్ నుండి తిరుపతి వెళ్తున్న అలయన్స్ ఎయిర్ లైన్స్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో శంషాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. పైలట్ సకాలంలో సమస్యను గుర్తించడంతో విమానంలో ఉన్న 67 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత ప్రజలు విమానం ఎక్కాలంటే భయపడి పోతున్నారు. దీనికి తగ్గట్టుగానే.. అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత అనేక విమానాల్లో సాంకేతిక లోపాలు తలెత్తి.. మధ్యలో ఆగిపోతున్న ఘటనలు అనేకం వెలుగు చూశాయి. కొన్ని సందర్భాల్లో ప్రయాణాలు మొదలు కావడానికి ముందే సాంకేతిక సమస్యల వల్ల ఆగిపోతే.. మరికొన్ని టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకు సాంకేతిక సమస్యల కారణంగా ఎమర్జెన్సీ ల్యాడింగ్ అయ్యాయి. తాజాగా ఈ కోవకు చెందిన మరో సంఘటన వెలుగులోకి వచ్చింది. శంషాబాద్‌లో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయ్యింది. ఆ వివరాలు..అయితే తాజాగా.. ఓ విమానంలో సాంకేతిక లోపం చోటు చేసుకోవడంతో.. అది శంషాబాద్ విమానాశ్రాయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయ్యింది. హైదరాబాద్ నుంచి తిరుపతి బయలుదేరిన అలయన్స్ ఎయిర్ లైన్స్ విమానం ఇలా అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. ఈ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే.. సాంకేతిక లోపం వెలుగులోకి వచ్చింది. అయితే పైలెట్ వెంటనే లోపాన్ని గుర్తించడంతో.. పెను ప్రమాదం తప్పింది. ఈ సమయంలో విమానంలో 67 మంది ప్రయాణికులు ఉన్నారు. సాంకేతిక లోపాన్ని గుర్తించిన వెంటనే.. పైలెట్ విమానాన్ని తిరిగి వెంటనే శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు.విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసిన తర్వాత.. దానిలో ఉన్న ప్రయాణికులను వెంటనే కిందకు దింపి.. లోపాన్ని పరిశీలించి సమస్య పరిష్కారం కోసం పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విమానంలోని 67 మంది ప్రయాణికులు.. తిరుపతి వెళ్లాల్సిన వారు. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ తర్వాత వారంతా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో పడిగాపులు కాస్తున్నారు. పైలెట్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పిందని అందరూ ఊపిరిపీల్చుకున్నారు.విమానా ప్రమాదాలు, విమానంలో సాంకేతిక లోపాలతో తిరిగి ఎమర్జెన్సీ ల్యాండింగ్ కావడం వంటి సంఘటనలు ఒకప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారేవి. కానీ ఇప్పుడు అవి కామన్ అయ్యాయి. కారణం రోజు ఏదో ఒక చోట విమాన ప్రమాద ఘటన చూస్తూ.. అది ఒక సాధారణ వార్తగా మారిపోయింది. మన దగ్గరే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా విమాన ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. నిత్యం ఏదో ఓ చోట ఏదో ఒక విమానం ప్రమాదానికి గురవుతునే ఉంది. విమానాల్లో ఇన్ని ప్రమాదాలు, సాంకేతిక లోపాలు వెలుగు చూస్తున్నా సరే.. ఆయా విమానాల కంపెనీలు మాత్రం వీటిని సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా.. ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారంటూ విమర్శాలు వస్తున్నాయి. కానీ ఈ ఘటనలపై చర్యలు శూన్యం అన్నట్లుగా ఉంది పరిస్థితి.

# వ్యవసాయ పొలాలకు మట్టిరోడ్లు.. తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం





హైదరాబాద్: తెలంగాణ పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెట్టించటానికి ప్రభుత్వం సిద్ధమైంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో పనుల జాతర కార్యక్రమం మళ్లీ మొదలుకానుంది. గతంలో విజయవంతం కావడంతో.. ప్రజల కోరిక మేరకు ఈ కార్యక్రమాన్ని తిరిగి చేపట్టనున్నారు. గ్రామాల్లో రోడ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, ఉపాధి అవకాశాలు కూడా పెరగనున్నాయి.తెలంగాణ గ్రామాల్లో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మరోసారి 'పనుల జాతర' కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. గత ఏడాది నవంబర్‌లో ప్రభుత్వం ప్రారంభించిన 'పనుల జాతర' మొదటి విడత విజయవంతం కావడంతో.. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి మరోసారి కార్యక్రమం నిర్వహించాలని విజ్ఞప్తులు వచ్చాయి.మొదటి విడతలో రూ. 4,529.07 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామాల్లో సీసీ రోడ్లు, వ్యవసాయ పొలాలకు మట్టిరోడ్లు, పశువుల షెడ్లు, వర్మి కంపోస్ట్ యూనిట్లు, కుంటలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌ల వంటి అనేక పనులు ఏకకాలంలో చేపట్టారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనుమతి కోరగా.. ఆయన వెంటనే ఆమోదం తెలిపారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా వర్షాలు ముగిసిన తర్వాత త్వరలోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. ఈ కార్యక్రమం గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యాలతో కూడిన ఒక సమగ్ర ప్రణాళికతో నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు.ఈ 'పనుల జాతర' ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి పథకాల ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి ఒక సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని గ్రామాలకు కొత్త ఊపునిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం చాలా గ్రామాల్లో సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు తెలిపారు. దాంతో పాటుగా పొలాలకు సరైన మట్టిరోడ్లు అందుబాటులో లేక వ్యవసాయ పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. ఉపాధి హామీ పథకం కింద మట్టిరోడ్లు నిర్మించనుండటంతో ఆ ఇక్కట్లు తొలిగిపోతాయని అధికారులు అంటున్నారు.

# గోదావరికి భారీగా వరద.. భద్రాచలం వద్ద 37 అడుగులకు ప్రవాహం



అమరావతి : భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తుండటంతో ప్రవాహం పెరిగింది. ప్రస్తుత నీటిమట్టం 37 అడుగులకు చేరడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది చాలా ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ రోజు ఉదయం నాటికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వరద ఉధృతి వల్ల స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు నీట మునిగాయి. వరద నీరు కళ్యాణ కట్ట వరకు చేరింది. భక్తులు నదిలో స్నానాలు చేసేందుకు ప్రమాదకరంగా మారడంతో అధికారులు నదిలోకి వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భక్తులు పవిత్ర స్నానాలు చేసే ప్రాంతాల్లో పోలీసులు పహారా ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.మరోవైపు, భద్రాచలం పట్టణానికి సమీపంలోని పర్ణశాల వద్ద కూడా వరద ప్రభావం కనిపిస్తోంది. అక్కడి నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక, 48 అడుగులకు చేరితే రెండో హెచ్చరిక, 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ఈ నేపథ్యంలో భద్రాచలం, పరిసర ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నారు.గోదావరి నదిలో వరద పెరుగుతున్న కొద్దీ భద్రాచలం పట్టణం, దాని చుట్టుపక్కల మండలాలకు తీవ్రమైన ముంపు ముప్పు పొంచి ఉంది. గోదావరి నీటిమట్టం పెరిగే కొద్ది ఏ ఏ ప్రాంతాలు ముంపునకు గురవుతాయనే దానిపై ఇరిగేషన్ శాఖ అధికారులు వివరాలను వెల్లడించారు. 43 – 48 అడుగుల స్థాయిలో భద్రాచలం పట్టణం వరద ముంపుకు గురవుతుంది. 48 – 53 అడుగులు స్థాయిలో చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 13 గ్రామాలు, భద్రాచలం పట్టణం ప్రభావితమవుతాయి. 53 – 58 అడుగుల స్థాయిలో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల్లోని మొత్తం 48 గ్రామాలు ముంపునకు గురవుతాయి. గోదావరి వరద63 – 68 అడుగులు చేరితే ఆరు మండలాల్లోని 85 గ్రామాలు వరద ప్రభావానికి లోనవుతాయి. 73 అడుగులు చేరితే దీన్ని ఈ అత్యంత ప్రమాదకర స్థాయిగా పరిగణిస్తారు. భద్రాచలం పట్టణంతో పాటు మొత్తం 109 గ్రామాలు వరద బారిన పడనున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నదికి అత్యధిక నీటిమట్టం 1986లో నమోదైంది.ఆ సమయంలో గోదావరి నీటిమట్టం 75.60 అడుగులకు చేరింది. ఇది ఇప్పటివరకు నమోదైన అత్యధిక వరద స్థాయి. ఆ తర్వాత 2022లో వచ్చిన వరదల్లో కూడా గోదావరి నీటిమట్టం గణనీయంగా పెరిగింది. 2022 జూలైలో నదిలో నీటిమట్టం 71.30 అడుగులుగా నమోదైంది. ఈ వరద 1986 తర్వాత వచ్చిన రెండో అతిపెద్ద వరదగా రికార్డుల్లో నిలిచింది.

# మైనర్ పిల్లలకు బైక్ ఇస్తున్నారా.. తల్లిదండ్రులూ బీ అలర్ట్.. ఈ కేసు మీకు ఉదాహరణ



అమరావతి : తల్లిదండ్రులారా! మీ పిల్లలకు వాహనాలు ఇస్తున్నారా? అయితే జాగ్రత్త! విజయవాడలో జరిగిన ఒక విషాద ఘటన ఓ ఉదాహరణగా మారింది. మైనర్ బాలుడు నడిపిన బైక్ ఒక వ్యక్తి ప్రాణాలు తీసింది. దీంతో బాలుడి తండ్రిపై కేసు నమోదైంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. పోలీసులు హెచ్చరిస్తున్నా, తల్లిదండ్రులు మాత్రం మారడం లేదు. మీ పిల్లల భవిష్యత్తును కాపాడుకోండి, ట్రాఫిక్ రూల్స్ పాటించండి.తల్లిదండ్రులూ.. బీ అలర్ట్.. మీ పిల్లలకు బైక్ ఇచ్చారో అడ్డంగా బుక్కైపోతారు.. మీపై పోలీస్ కేసు తప్పదు. పోలీసులు పదే, పదే హెచ్చరిస్తున్నా సరే కొంతమంది తల్లిదండ్రులు మాత్రం పిల్లలకు (మైనర్లకు) బైక్‌లు ఇస్తున్నారు. వాళ్లు నేరుగా రోడ్డుపైకి వచ్చి ప్రమాదాలకు కారణం అవుతున్నారు. తాజాగా విజయవాడలో మరో ఘటన జరిగింది.. ఓ బాలుడు బైక్ వేసుకుని రోడ్డుపైకి వచ్చాడు. అక్కడ రోడ్డుపై ఓ వ్యక్తిని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది.. మైనర్‌కు వాహనం ఇచ్చిన బాలుడి తండ్రిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనలో ఒకరు చనిపోవడంతో బాలుడి తండ్రిపై కేసు నమోదైంది.విజయవాడ భానునగర్‌కు చెందిన పెదపూడి రాజారావు (25) ఆటో డ్రైవర్. ఆయన శనివారం (ఆగస్టు 16న) ఉదయం టిఫిన్ కోసం %దీ.=.ు.ూ%. రోడ్డు దాటుతున్నారు. ఇంతలో ఒక బైక్ వేగంగా వచ్చి ఆయన్ను ఢీకొట్టింది. ఈ ఘటనలో రాజారావుకు తలకు తీవ్ర గాయమైంది. స్థానికులు ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. తలలో రక్తం గడ్డ కట్టడంతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం ఆయన మరణించారు. ఈ ప్రమాదానికి కారణమైన ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మధురానగర్ పప్పులమిల్లు ప్రాంతానికి చెందిన బాలుడు వాహనం నడిపినట్లు గుర్తించారు. మైనర్‌కు ద్విచక్రవాహనం ఇచ్చినందుకు బాలుడి తండ్రిపై గుణదల పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు ఈ ఘటనపై విచారణ చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఎవరికైనా సరే 18 ఏళ్లు నిండితే లైసెన్స్ తీసుకోవడానికి అర్హులు.. కానీ కొందరు మాత్రం లైసెన్స్ లేకుండానే వాహనాలు నడుపుతున్నారు. ముఖ్యంగా మైనర్లు బైక్‌లు తీసుకుని రోడ్డెక్కుతున్నారు. వాస్తవానికి మోటారు వాహన చట్టం ప్రకారం 18 ఏళ్లలోపు వారు గేర్లు లేని బైక్ నడపడానికి వీల్లేదు. ఒకవేళ ఈ ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తారు.. కోర్టుకు హాజరుపరిస్తే రూ.500 నుంచి రూ.25 వేల వరకు జరిమానా విధించే ఛాన్స్ ఉంటుంది. మైనర్లకు వాహనం ఇస్తే తల్లిదండ్రులు, స్నేహితులు ఎవరైనా సరే.. యజమానులకు మూడు వారాలు జైలు శిక్ష రూ.5వేల నుంచి రూ.25 వేల జరిమానా కూడా ఉంటుంది. అలాగే వాహనం ఇచ్చిన వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అధికారం కూడా ఉంది. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని పోలీసులు సూచిస్తున్నారు. పిల్లలపై ప్రేమతో వాహనాలు ఇచ్చి చిక్కుల్లో పడొద్దు అంటున్నారు. అలాగే పిల్లలకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందంటున్నారు. కాబట్టి మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచిస్తున్నారు పోలీసులు.


# ఏపీలో పింఛన్‌లు.. ఈ రూల్ గురించి తెలుసా, కీలక ప్రకటన.. కచ్చితంగా తెలుసుకోండి



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆరోగ్య, దివ్యాంగుల పింఛన్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అనర్హులైన పింఛనుదారులకు నోటీసులు జారీ చేస్తోంది. అర్హత కలిగిన వారు అప్పీల్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. వైకల్యం 40 శాతం కన్నా తక్కువగా ఉంటే పింఛన్ రద్దు చేస్తారు. అయితే, వితంతు పింఛనుకు అర్హత ఉన్నవారికి ఆ పింఛను మంజూరు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ ప్రక్రియ ఈ నెల 25 నాటికి పూర్తవుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రంలో ఆరోగ్య, దివ్యాంగుల కేటగిరీల్లో పింఛన్లు తీసుకుంటున్న అనర్హులకు నోటీసులు జారీ చేస్తున్నారు. అయితే నోటీసులు ఇచ్చిన వారిలో ఎవరైనా అర్హతలు ఉంటే కనుక అప్పీల్ చేయొచ్చు. ఈ మేరకు ప్రభుత్వ అధికారులు కీలక ప్రకటన చేశారు. 'దివ్యాంగుల పింఛన్ అప్పీల్ ప్రక్రియకు అనర్హులుగా నోటీసు అందుకున్న వారు, తాము అర్హులమని భావించినట్లయితే, తమ సమీప మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) లేదా మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించి, తమ అర్జీని సమర్పించవచ్చు. అధికారులు మీ అర్జీని పెన్షన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి, తదుపరి కార్యాచరణ జరుపుతారు. షెడ్యూల్ ప్రకారం, మిమ్మల్ని ఆస్పత్రికి హాజరుకావాలని కోరుతూ మరో నోటీసు జారీ చేయబడుతుంది. ఎక్కడ, ఎప్పుడు అనే వివరాలను నోటీసు ద్వారా మీకు తెలియజేస్తారు. మరిన్ని వివరాలకు సమీప గామ/వార్డు సచివాలయ అధికారులను సంప్రదించండి' అని తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు తీసుకుంటున్న అనర్హులను గుర్తించే పనిని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టింది. ఆరోగ్య, దివ్యాంగుల కేటగిరీల్లో పింఛన్లు పొందుతున్న వారిలో అర్హత లేని వారిని తొలగించనున్నారు. జనవరి నుండి ఇప్పటి వరకు తనిఖీలు చేశారు. అనర్హులుగా గుర్తించిన వారికి నోటీసులు జారీ చేస్తారు. వారి పింఛన్లను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇస్తారు. ఈ ప్రక్రియ గురువారం నుండి మొదలై ఈ నెల 25 నాటికి పూర్తవుతుంది. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఈ పనిని పూర్తి చేస్తారు.వైద్యుల ధ్రువీకరణలో వైకల్యం 40 శాతం కన్నా తక్కువగా ఉంటే పింఛన్ రద్దు చేస్తారు. 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉండి, తీవ్రమైన అనారోగ్యం లేకున్నా రూ.15 వేల పింఛను తీసుకుంటున్న వారి పింఛను రూ.6 వేలకు తగ్గిస్తారు. ది%స్త్ర%వ్యాంగులు కాని వారు, 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉండి వృద్ధుల కేటగిరీలోకి వస్తే వారికి రూ.4 వేల పింఛను ఇస్తారు. కొత్త సదరం ధ్రువీకరణ పత్రాలను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఉచితంగా ఇస్తారు. వైకల్య శాతంపై లబ్ధిదారులకు ఏవైనా సందేహాలు ఉంటే అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. వైద్య బృందాలు నిర్ధారించిన వైకల్య శాతంలో తేడాలు ఉంటే, లబ్ధిదారులు అప్పీల్ చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ ద్వారా నిజమైన లబ్ధిదారులకు మాత్రమే పింఛన్లు అందేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రభుత్వం ఇటీవల పింఛన్లపై తనిఖీలు చేసింది. ఆరోగ్య, దివ్యాంగుల పింఛన్లలో అనర్హులుగా తేలిన కొందరికి వితంతు పింఛనుకు అర్హత ఉందని గుర్తించారు. పింఛన్లు రద్దు చేస్తూ ప్రభుత్వం నోటీసులు జారీ చేస్తోంది. దివ్యాంగుల పింఛను రద్దు చేసినా, వితంతు పింఛను ఇవ్వాలని అధికారులు దృష్టికి తీసుకువస్తున్నారు. దీనిపై గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (%ూజు=్రా%) అధికారులు దృష్టి సారించారు. కొంతమందికి దివ్యాంగుల పింఛన్ రద్దు చేశారు. కానీ వాళ్లకు వితంతు పింఛన్ వచ్చే అవకాశం ఉంది. వారు తమకు వితంతు పింఛను కింద అర్హత ఉందని చెబుతున్నారు.. తమకు వితంతువు కింద పింఛను మంజూరు చేయాలని కోరుతున్నారు. ఎంతమందికి ఇలాంటి సమస్య ఉందో తెలుసుకుంటున్నారు. ఈ విషయాన్ని త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నారు. ప్రభుత్వం అన్ని విషయాలు పరిశీలించి ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తోమంటోంది.


# విశాఖపట్నంలో 55 అడుగుల భారీ త్రిశూలం, ఢమరుకం..

## రూ.1.50 కోట్లతో అక్కడే ఫిక్స్



విశాఖపట్నం పర్యాటక అభివృద్ధిలో భాగంగా కైలాసగిరిపై 1.50 కోట్ల రూపాయలతో భారీ త్రిశూలం, ఢమరుకం నిర్మాణం చేపట్టనున్నారు. మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, హోంమంత్రి వంగలపూడి అనితలు భూమిపూజ చేశారు. అంతేకాకుండా, బీచ్ రోడ్డులో 3.5 కోట్ల రూపాయలతో యూహెచ్-3 హెచ్ హెలికాప్టర్ మ్యూజియాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. విశాఖను పర్యాటక నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు మంత్రి స్వామి.విశాఖపట్నంలో పర్యాటక నగరంగా తీర్చిదిద్దే దిశగా మరో అడుగు ముందుకుపడింది. వీఎంఆర్‌డీఏ (విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ) విశాఖపట్నంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఉన్న కైలాసగిరికి మరిన్ని హంగులు అద్దుతోంది. నగరంలోని కైలాసగిరిపై భారీ త్రిశూలం ఏర్పాటు చేస్తున్నారు. కైలాసగిరిపై రూ.1.50 కోట్లతో భారీ త్రిశూలం, ఢమరుకం నిర్మాణానికి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, హోంమంత్రి వంగలపూడి అనితలు భూమిపూజ చేశారు. కైలాసగిరిపై 55 అడుగుల ఎత్తయిన త్రిశూలం నిర్మిస్తారు.. దానితో పాటు 18 అడుగుల ఢమరుకం కూడా ఉంటుంది. నగరం మొత్తం కనిపించేలా ఈ త్రిశూలం, ఢమరుకాన్ని తయారు చేస్తారు. దీని నిర్మాణానికి ఫైబర్ ఉపయోగిస్తారు.. తుఫాన్‌లు, ఇతర ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా ఏర్పాటు చేస్తున్నారు.కైలాసగిరిపై ఏర్పాటు చేస్తున్న ఈ త్రిశూలం, ఢమరుకం హనుమంతవాక వైపు ఉంటుంది. ప్రతిరోజూ చీకటిపడిన తర్వాత వెలుగులు విరజిమ్మేలా ప్లాన్ చేశారు. అంతేకాదు విశాఖపట్నం బీచ్ రోడ్డులో యూహెచ్-3 హెచ్ హెలికాప్టర్ మ్యూజియాన్ని కొత్తగా ఏర్పాటు చేశారు.. దీనిని మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, వంగలపూడి అనితలు కలసి ప్రారంభించారు. ఈ మ్యూకజియం కోసం ఏకంగా రూ.3.5 కోట్లు ఖర్చు చేశారు. విశాఖపట్నం బీచ్ రోడ్డులో ఈ యుహెచ్-3 హెచ్ హెలికాప్టర్‌ను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. ఇది కురుసుర సబ్‌మెరైన్, టీయూ-142, సీ హ్యారియర్ యుద్ధ విమానాల మ్యూజియాల సరసన నిలుస్తుంది.సాగరతీర నగరం విశాఖను పర్యాటక నగరంగా తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు మంత్రి స్వామి. ఈ ప్రాంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్‌తో పాటుగా విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ కూడా పాల్గొన్నారు.కైలాసగిరిపై ఇప్పటికే శివపార్వతుల విగ్రహం ఉంది.. విశాఖపట్నం వచ్చిన ప్రతి పర్యాటకుడు అక్కడికి వెళ్లి కచ్చితంగా ఫోటోలు తీసుకుంటారు. విశాఖపట్నంలో ముఖ్యమైన పర్యాటక ప్రాంతంగా కైలాసగిరి ఉంది. ఇప్పుడు భారీ త్రిశూలం, ఢమరుకం ఏర్పాటుతో మరింత పర్యాటకశోశ కనిపిస్తుందని భావిస్తున్నారు.. త్వరలోనే ఈ త్రిశూలం పనులు ప్రారంభమవుతాయని చెబుతున్నారు.

# కరెంట్ షాక్‌తో మరో ఇద్దరు మృతి.. వినాయకుడి విగ్రహం తరలిస్తుండగా ప్రమాదం



హైదరాబాద్: హైదరాబాద్‌లో వరుస విషాదాలు చోటుచేసుకుంటున్నాయి. బండ్లగూడలో వినాయక విగ్రహాన్ని తరలిస్తుండగా కరెంట్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఇదిలా ఉండగా.. రామంతాపూర్ శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో రథం విద్యుత్ తీగలను తాకడంతో ఐదుగురు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరవకముందే తాజాగా దుర్ఘటన జరిగింది.హైదరాబాద్ రామంతాపూర్ విషాద ఘటన మరువకముందే నగరంలో మరో విషాదం చోటు చేసుకుంది. కరెంట్ షాక్‌తో తాజాగా మరో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న క్రమంలో యువకులు కరెంట్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే.. నగరానికి చెందిన కొందరు యువకులు వినాయక మండపానికి భారీ భారీ గణనాథుడి విగ్రహాన్ని ట్రాక్టర్ పై తరలిస్తుండగా.. బండ్లగూడ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది.ట్రాక్టర్‌పై ఉన్న భారీ విగ్రహం హై టెన్షన్ విద్యుత్ వైర్లను తాకడంతో.. విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు యువకులు టోని (21), వికాస్ (20) అక్కడికక్కడే మరణించారు. అఖిల్ అనే మరో యువకుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో ట్రాక్టర్ టైర్లు పూర్తిగా కాలిపోయాయి. పోలీసులు, క్రేన్ సహాయంతో విగ్రహాన్ని అక్కడ నుంచి తొలగించారు. ఈ దుర్ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇక రామంతాపూర్‌లోని గోఖలే నగర్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల సమయంలో ఆదివారం అర్థరాత్రి ఘరో విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రథయాత్ర సందర్భంగా.. శ్రీకృష్ణుడి రథం విద్యుత్ తీగలను తాకి షాక్‌కు గురై ఐదుగురు మరణించారు. వాహనం బ్రేక్ డౌన్ కావటంతో కొందరు యువకులు చేతులతో రథాన్ని తోస్తుండగా.. విద్యుత్ వైర్లు తగిలి ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో మొత్తం తొమ్మిది మంది స్పృహ కోల్పోయారు. వీరిలో ఐదుగురు ఘటనా స్థలంలోనే మరణించగా.. మరో నలుగురిని చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలించారు. వీరిని రక్షించడానికి స్థానికులు సీపీఆర్ వంటి ప్రాథమిక చికిత్సలు అందించినా ఫలితం లేకుండా పోయింది. రామంతాపూర్ ఘటనపై సీఎం రేవంత్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కవిత సహా పలువురు విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# వైఎస్ వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్ రెడ్డికి భారీ ఊరట..

## సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు



అమరావతి : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్ రెడ్డి, సీబీఐ అధికారి రాంసింగ్‌పై ఉన్న కేసులను కొట్టివేసింది. సాక్షులను బెదిరిస్తున్నారని, ఆధారాలు తారుమారు చేస్తున్నారని సునీత తరపు న్యాయవాది వాదించారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తుపై కోర్టు పలు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ సెప్టెంబర్ 9కి వాయిదా పడింది.మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత రెడ్డి, అల్లుడు రాజశేఖర్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట దక్కింది. మంగళవారం సుప్రీం కోర్టులో వైఎస్ వివేకా హత్యకేసుపై విచారణ జరగ్గా.. వివేకా కుమార్తె సునీత, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సీబీఐ అధికారి రాంసింగ్‌పై ఉన్న కేసులను కొట్టివేస్తామని జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌ల ధర్మాసనం తెలిపింది. కోర్టులో విచారణ సందర్భంగా వివేకా హత్య కేసులో అవినాష్‌తో సహా నిందితుల బెయిల్‌ను రద్దు చేయాలని వైఎస్ సునీత తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోర్టులో వాదించారు. సీబీఐ దర్యాప్తును త్వరగా ముగించిందని.. కేసులో సూత్రదారులు ఎవరో బయటకు రావాల్సి ఉందని.. అందుకే లోతుగా విచారణ జరగాలన్నారు. ఈ కేసులో సాక్షులను బెదిరిస్తున్నారని, సాక్ష్యాలను నాశనం చేస్తున్నారని కోర్టుకు వివరించారు. వైఎస్ సునీత దంపతులతో పాటు సీబీఐ అధికారి రాంసింగ్‌పైనా తప్పుడు కేసులు పెట్టారని వాదించారు. దీంతో ధర్మాసనం వారిపై కేసుల్ని క్వాష్ చేసింది.వైఎస్ వివేకా హత్యకేసులో నిందితులను జైలులో కాలపరిమితి లేకుండా ఉంచడం మంచిది కాదు కానీ.. ఈ హత్య జరిగిన తీరు చూస్తే 2, 5 ఏళ్ల నిందితులకు చాలా తక్కువ శిక్ష అనిపిస్తోందని సీబీఐ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో నిందితులు ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేసినట్లు తేలిందని.. వివేకాది గుండెపోటని ముందు ప్రచారం చేశారని.. ఆ తర్వాత మళ్లీ రక్తపు వాంతులంటూ ప్రచారం చేయడాన్ని గుర్తు చేశారు. వివేకాది హత్యకాదని నిరూపించేందుకు ప్రయత్నాలు జరిగాయన్నారు. ఈ వివరాలు సీబీఐ దర్యాప్తులో బయటపడ్డాయన్నారు.ఈ హత్యకేసులో నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారని ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదించారు. వివేకా హత్య కేసులో అప్రూవర్ దస్తగిరిని బెదిరించారని కోర్టుకు తెలిపారు. దీనికి సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయని.. ఈ కేసు తీవ్రతను బట్టి కోర్టు నిందితులకు మరణశిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు.ఈ వాదనలు విన్న సుప్రీం కోర్టు ధర్మాసనం వివేకా కేసులో తదుపరి దర్యాప్తుపై సీబీఐకి ఆదేశాలు ఇచ్చింది. నిందితుల బెయిల్ రద్దు అంశంపై కూడా సీబీఐ అభిప్రాయం కోరింది. వివేకా కుమార్తె, అల్లుడు, సీబీఐ అధికారిపై పెట్టిన కేసులను కొట్టివేసింది.. వారిపై కేసు పెట్టడం చట్ట దుర్వినియోగమేనని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిపై కేసులు పెట్టేందుకు సరైన కారణం లేదని వ్యాఖ్యానించింది. ఈ మేరకు తదుపరి విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది.

# ఆగస్టు 22న తెలంగాణ బంద్.. పిలుపునిచ్చిన ఓయూ జేఏసీ



హైదరాబాద్: తెలంగాణలో ఆగస్టు 22న ఓయూ జేఏసీ బందుకు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తాజాగా మోండా మార్కెట్‌లో మార్వాడీలు దళితుడిపై దాడి చేయడాన్ని ఖండిస్తూ.. ఓయూ జేఏసీ బందుకు పిలుపునిచ్చింది. ప్రజలందరూ దీనికి మద్దతిచ్చి.. బందును విజయవంతం చేయాలని కోరుతున్నారు. మార్వాడీలు తెలంగాణలో ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్నారని, స్థానికులపై దాడులకు పాల్పడుతున్నారని ఓయూ జేఏసీ ఆరోపిస్తోంది. అయితే మార్వాడీ ఉద్యమానికి కొందరు మద్దతిస్తుండగా.. మరి కొందరు వ్యతిరేకిస్తున్నారు. ఆవివరాలు..తెలంగాణలో మరోసారి బందుకు సంబంధించిన ప్రకటన వెలువడింది. ఆగస్టు 18న మార్వాడీలకు వ్యతిరేకంగా ఆమనగల్లు ప్రాంత వ్యాపారస్తులు బందుకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి బందుకు పిలుపునిచ్చారు. ఆగస్టు 22న తెలంగాణ అంతటా బంద్ పాటించాలంటూ ప్రకటన వెలువడింది. ఓయూ జేఏసీ ఈ బందుకు పిలుపునిచ్చింది. మరి బందుకు కారణం ఏంటి.. ఎందుకు అనే వివరాలు తెలియాలంటే..ఆగస్టు 22న ఓయూ జేఏసీ తెలంగాణ బందుకు పిలుపునివ్వడానికి ప్రధాన కారణం మార్వాడీల అంశం. తాజాగా మార్వాడీలు మోండా మార్కెట్‌లో ఓ దళితుడిపై దాడి చేశారు. ఈ ఘటనను ఖండిస్తూ ఈ నెల అనగా ఆగస్టు 22న తెలంగాణ బందుకు పిలుపునిస్తున్నట్లు ఓయూ జేఏసీ తెలిపింది. దీని గురించి ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ప్రకటన చేశారు. సోమవారం నాడు ఓయూ ఆర్ట్స్ కాలేజీ దగ్గర.. మార్వాడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. గుజరాత్, రాజస్తాన్ రాష్ట్రాలకు చెందిన మార్వాడీలు తెలంగాణకు వలస వచ్చి... ఇక్కడి కుల వృత్తులను దెబ్బతీస్తున్నారన్నారని ఆరోపించారు. ఒకప్పుడు తెలంగాణ.. ఆంధ్ర పెత్తందారుల నుంచి బయటపడితే.. ఇప్పుడు రాష్ట్రాన్ని మార్వాడీలు దోచుకుంటున్నారని మండి పడ్డారు. వారు ఇక్కడ ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్నారి ఆరోపించారు. అక్కడితో ఆగకుండా స్థానికులపై దాడులకు పాల్పడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోండా మార్కెట్‌లో దళితుడిపై దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని.. ఇందుకు నిరసనగా ఆగస్టు 22న తెలంగాణవ్యాప్తంగా బందు పాటించాలని ఆయన కోరారు.ఇక తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ ప్రచారం రాజకీయంగా ఉద్రిక్తంగా మారింది. కొందరు దీనికి మద్దతిస్తుండగా.. మరి కొందరు మాత్రం వ్యతిరేకిస్తున్నారు. బీజేపీ నేతలైన బండి సంజయ్, రాజాసింగ్‌లు మార్వాడీలకు మద్దతుగా నిలుస్తున్నారు. బండి సంజయ్ మార్వాడీలకు మద్దతు తెలుపుతూ.. ఇది హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర అని ఆరోపించారు. మార్వాడీ గో బ్యాక్ అంటే.. తాము మటన్, డ్రైక్లీనింగ్ పేరుతో వ్యాపారాలు నిర్వహిస్తున్న ఓ వర్గం వారు నిర్వహించే కుల వృత్తులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో మార్వాడీలు వ్యాపారం చేస్తూ సంపద సృష్టిస్తున్నారని తెలిపారు. వారు వారి వ్యాపారాల గురించి తప్ప.. అధికారం కోసం ఎన్నడు పాకులాడలేదని తెలిపారు.అయితే పిడమర్తి రవి మార్వాడీ గో బ్యాక్ ఉద్యమానికి మద్దతిస్తున్నారు. తెలంగాణలో ఇకపై ఒక్క కొత్త మార్వాడీ షాపు పెట్టినా ఊరుకోమని హెచ్చరించారు. వారు తెలంగాణను వదిలి వెళ్లే వరకు పోరాటం చేస్తామని ప్రకటించారు. వారు జీఎస్టీ కట్టరని, బిల్లు ఇవ్వరని.. తెలంగాణలో వ్యాపారం చేసి సంపాదించిన డబ్బును రాజస్తాన్, గుజరాత్ రాష్ట్రాలకు తరలిస్తుంటారని ఆరోపించారు. వారు ఇచ్చే చందాలతోనే బీజేపీ బతుకుతోందని.. అదుకే ఆ పార్టీ నేతలు వారికి మద్దతు ఇస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంలో మార్వాడి ఉద్యమం తెర మీదకు రావడానికి ప్రధాన కారణం.. వీరికి వ్యతిరేకంగా వచ్చిన ఓ పాట. వకొన్ని రోజుల క్రితం గోరేటి రమేష్ అనే వ్యక్తి మార్వాడీల దోపిడీని వివరిస్తూ పాట పాడారు. అందుకు గాను పోలీసులు అతడిని అరెస్ట్ చేయడంతో ఇది కాస్త తీవ్ర రూపం దాల్చింది.

# ఈఆర్‌సీ కీలక ప్రకటన.. ఎక్కడైనా ఉత్పత్తి.. హైదరాబాద్‌లో వినియోగం



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. ఇకపై రాష్ట్ర ప్రజలు తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ పెట్టుకుని, ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను హైదరాబాద్‌లో వాడుకోవచ్చు. అంతేకాదు, మిగిలిన కరెంటును డిస్కమ్‌కు అమ్మేయవచ్చు. దీనికి సంబంధించిన నిబంధనలను తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 10 కిలోవాట్ల వరకు సోలార్ ప్యానెల్స్‌కు డిస్కమ్ మీటర్ ఏర్పాటు చేస్తుంది. ఈ నిర్ణయం సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి తీసుకున్నట్లు తెలుస్తోంది.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రజలకు బంపరాఫర్ ప్రకటించింది. రాష్ట్రంలోని ప్రజలు తమ ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ పెట్టుకోవచ్చు. అక్కడ ఉత్పత్తి అయ్యే కరెంటును హైదరాబాద్‌లో వినియోగించుకోవచ్చు అని తెలిపింది. దీనిపై తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ప్రకటన చేసింది. అలానే దీని అమలుకు సంబంధించిన నిబంధనలను వెబ్‌సైట్‌లో పొందు పరిచింది. ప్రజలు వాటిని చూసి మార్పులు, చేర్పులకు సంబంధించి ఏవైనా సూచనలు చేయడానికి సెప్టెంబర్ 5 వరకు గడువు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈఆర్‌సీ ఈ రూల్స్‌ను రూపొందించింది.గ్రాస్ మీటరింగ్, నెట్ మీటరింగ్, వర్చువల్ నెట్ మీటరింగ్, గ్రూప్ నెట్ మీటరింగ్ అనే నాలుగు రకాల పద్ధతులకు సంబంధించి ఈఆర్‌సీ నిబంధనలు చేసింది. ఈక్రమంలో నెట్ మీటరింగ్ విధానానికి సంబంధించి కీలక ప్రకటన చేసింది. సుమారు 10 కిలోవాట్ల దాకా సోలార్ రూఫ్‌టాఫ్‌కు మీటరింగ్ ఏర్పాటు చేయడానికిగాను సాధ్యాసాధ్యాల నివేదికతో పనిలేకుండా.. వినియోగదారుడికి డిస్కమ్ మీటర్ బిగించాలి అని తెలిపింది. అంటే 10 కిలోవాట్ల వరకు సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకుంటే.. దీనికి డిస్కమ్ వాళ్లే మీటర్ ఏర్పాటు చేస్తారు. ఇందుకోసం పెద్దగా రిపోర్టులు కూడా అవసరం లేదని తెలిపారు.అదే గ్రూప్ మీటరింగ్ అంశానికి వస్తే.. వేరే ప్రాంతాల్లో ఉత్పత్తి చేసిన కరెంటును భాగ్యనగరం అదే హైదరాబాద్ నగరంలో కూడా వాడుకోవచ్చు. ఒకవేళ కరెంటు మిగిలితే, దానిని డిస్కమ్‌కు అమ్ముకోవచ్చని తెలిపింది. దీనికి సంబంధించిన ధరలను ఈఆర్‌సీ నిర్ణయిస్తుంది. అదే వర్చువల్ మీటరింగ్ విధానంలో.. ఒక ఊరిలో కరెంటు ఉత్పత్తి చేసే వ్యక్తితో హైదరాబాద్‌లో ఉండే వ్యక్తి ఒప్పందం చేసుకోని.. సిటీలో ఆ విద్యుత్‌ని వినియోగించుకోవచ్చు. ఈ విధానంలో 100 కిలోవాట్ల దాకా విద్యుత్‌ను మార్పిడి చేసుకునేందుకు వెసులుబాటు కల్పించారు.సౌర విద్యుత్ ఉత్పత్తి, వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకుంది అంటున్నారు. కొన్ని రోజుల క్రితమే రేవంత్ సర్కార్.. మహిళా సంఘాలు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు గాను.. వారికి 4 ఎకరాల సర్కార్ భూమిని కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.కేంద్ర ప్రభుత్వం కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి, వినియోగం పెంచడం కోసం 2024, ఫిబ్రవరిలో పీఎం సూర్యా ఘర్ ముఫ్త్ బిజిలి యోజనపథకాన్ని తీసుకువచ్చింది. దీని ద్వారా ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్తును ఉత్పత్తి చేసుకోవచ్చు. సుమారు 300 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ లభించే ఈ పథకానికి విశేష స్పందన లభిస్తోందని కేంద్రం తెలిపింది. మార్చి, 2027 నాటికి కోటి ఇళ్లకుపైగా సౌర విద్యుత్తు సమకూర్చాలని కేంద్ర లక్ష్యంగా పెట్టుకుంది.

# GST rejig: A big step to boost economy and simplify tax regime

GST will undergo a major restructuring since its roll-out in 2017; it will give a boost to consumption and production, though it comes with a price tag of Rs 50,000 croreThe Indian economy is as resilient as ever, but it has come under severe attack from none other than the US President Donald Trump, who mocked it as a “dead economy.” It is true that of late the economy is facing issues, and many of its sectors, including the automobile industry, FMCG, and mining and quarrying, are facing challenges. The Government is now taking major steps to correct the dips. A major GST reform is on the cards. To overhaul India's indirect taxation framework, Finance Minister Nirmala Sitharaman is set to present the Centre's case for sweeping reforms to the Goods and Services Tax (GST) structure at a key meeting with a Group of Ministers (GoM) on August 20-21, 2025. The proposed changes promise a significant simplification of the GST system, a reduction in consumer prices, and a much-needed stimulus to consumption and economic growth.At the heart of the Centre's proposal is a rationalisation of GST tax slabs from the current four (5 per cent, 12 per cent, 18 per cent, and 28 per cent) to just two major slabs — 5 per cent and 18 per cent — alongside a special 40 per cent “sin tax” for select demerit goods. After its approval, 5 per cent GST would cover essential goods, aimed at easing the burden on the middle class and rural population, while 18 per cent GST would be applicable to most of the items currently in the 12 per cent and 28 per cent categories. The 40 per cent GST would be applicable to high-tax items such as pan masala, tobacco, and online gaming-products deemed non-essential or harmful. This overhaul, if approved by the GoM and later ratified by the GST Council, will eliminate the 12 per cent and 28 per cent slabs altogether. The rejig is expected to reduce the cost of a wide range of daily-use and mid-range items, including toothpaste, pressure cookers, hair oil, utensils, readymade garments, shoes, mobile phones, and computers. Cars and two-wheelers, which are currently taxed at 28 per cent plus cess, could shift to the 18 per cent slab, potentially reducing prices by 10-15 per cent and giving a much-needed boost to the automobile sector.However, this economic booster would cost the exchequer a whopping sum of Rs 50,000 crore, but the economic impact is expected to be positive. It is likely to increase consumer spending on commonly used items. Vehicle sales would rise across different segments. Besides, GST simplification would also be a big support to MSMEs and the agriculture sector. With essential goods seeing reduced GST, small businesses and farmers may benefit from lower input costs and increased demand.Not to forget, it would be easier for entrepreneurs to file simpler returns and face reduced disputes, benefiting businesses and tax authorities alike. With better margins and demand, labour-intensive sectors such as garments, electronics, and consumer goods could see growth and the creation of job opportunities. The structural simplification of GST could enhance India's appeal as an investment destination. The 2025 GST rejig will determine not just what becomes cheaper, but how India grows.

# Himalayas: Need for Strong Monitoring, Response, and Governance

The Dharali and Kishtwar tragedies must not fade into another chapter of ignored warnings. A dedicated climate and disaster-resilience policy for the Himalayan states is an urgent necessity. Inaction will result in loss of lives in the hills, and water insecurity, energy disruptions, and ecological collapse across the plainsThe monsoon, once a season of renewal for India’s farms and forests, has become a season of dread in the Himalayas. On August 5, 2025, a catastrophic cloudburst struck Dharali village in Uttarkashi, Uttarakhand, unleashing flash floods and landslides that swept away homes, roads, and lives. Before the region could recover, Kishtwar, Jammu & Kashmir, was struck by another tragedy, as a cloudburst claimed several lives, left over 200 missing, and crippled vital bridges and highways.

These disasters were not isolated. In just one intense weekend this monsoon, Himachal Pradesh recorded 19 cloudbursts, 23 flash floods, and 16 major landslides, displacing thousands. From Kinnaur and Kullu to Chamoli and Rudraprayag, the pattern is clear: Intense rainfall events, cloudbursts, river overflows, and glacial lake outburst floods (GLOFs) are no longer rare shocks — they are becoming seasonal certainties.

A Fragile Region Under Siege

The Himalayas have always been geologically young and fragile, prone to landslides, earthquakes, and floods. But in recent decades, the frequency, intensity, and destructiveness of these hazards have risen sharply. Warmer temperatures, shifting monsoon patterns, and rapid glacier melt are amplifying the risks.The 2013 Kedarnath disaster was a grim warning. As Executive Director of the National Institute of Disaster Management (NIDM), I led the post-disaster field assessment that identified both natural and human-induced drivers of the tragedy.

Why disasters in the Himalayas are becoming more deadly?

While heavy rainfall and sudden cloudbursts are natural to mountainous regions, the calamities we see today are progressively shaped by human choices. Climate change is accelerating the melting of glaciers, destabilising terrain, and raising the risk of glacial lake outburst floods. Simultaneously, spontaneous urbanisation has replaced conventional buildings with concrete on fragile slopes, often lacking sufficient geological assessments, while poor drainage systems and intrusions on riverbanks disrupt the natural watercourse. Infrastructure expansion has intensified the issue, as hydropower projects, roads, and tunnels are built in vulnerable regions, with blasting and deforestation further weakening hillsides and increasing hazards across whole river basins. Poor governance worsens these problems, as building codes, risk zoning, and environmental safeguards are inadequately enforced, and disaster risk mitigation initiatives are fragmented among different departments rather than being mainstreamed across all sectors.

Ignored Warnings, Repeated Mistakes

The outcomes of the 2013 and 2021 disasters were clear, highlighting the pressing requirement for enhanced protection in the Himalayan area. They advocated for stringent hazard zoning and enhanced regulation of high-risk regions, along with the implementation of compulsory Disaster Impact Assessments (DIA) in addition to Environmental Impact Assessments (EIA). Also significant was the advice to limit hydropower projects in ecologically sensitive areas and implement ecosystem-based planning emphasising slope stabilisation. The reports emphasised the importance of improving early warning systems and boosting community preparedness to enhance resilience in the face of future disastersYet most of these recommendations remain unimplemented. Development continues to prioritise short-term economic gains over long-term safety. In many towns, the same risky construction patterns persist, as if the disasters of the past decade never happened.

Human, Economic, and Ecological

Every season of inaction carries a devastating cost. Entire families are buried in landslides, children orphaned, livelihoods lost. Economic damages — destroyed roads, bridges, power projects, and farmland — run into thousands of crores annually. Recovery is slow, especially in remote villages, where losses are often permanent. Ecologically, the damage is silent but profound. Forests are lost to landslides and debris flows. River courses are altered, glacial retreat accelerates, and biodiversity is threatened.

Why the Existing Framework Falls Short?

India’s national disaster management framework, although strong in many aspects, is not specifically tailored for the unique hazards of the Himalayas. The region’s terrain, weather unpredictability, and logistical challenges require a spe-



cialised approach.Response times are often too slow due to difficult terrain and broken transport routes, which hinder rescue efforts during the critical “golden hour.” Moreover, institutional responsibilities are fragmented. Scientific research exists in isolation, often disconnected from operational planning. Local governments lack resources, and community engagement in preparedness remains limited.

Development in the Himalayas

A focused framework for the Himalayas will only thrive if there is a significant change in planning and governance. This means development in hilly terrains must be planned with risks in mind — by enforcing eco-friendly zoning, incorporating rainwater harvesting, and guaranteeing slope stabilisation in all hilly regions. Infrastructure growth needs to be resistant to disasters, requiring mandatory Disaster Impact Assessments, banning construction in landslide-prone zones, and implementing resilient building designs as a standard.Equally important is viewing nature as the primary defence by rejuvenating degraded slopes through the planting of native species, restoring historic water management systems, and protecting wetlands as natural barriers.Technology should also be utilised for readiness by enhancing satellite surveillance, implementing AI-driven risk assessment, and guaranteeing that last-mile mobile notifications reach at-risk populations.Ultimately, strategies focused on the community must stay central, incorporating local insights into risk management and enabling villages to act as the primary and most efficient line of defence.

Need for a Dedicated Himalayan Disaster Resilience Framework

To genuinely transform the planning and governance of the fragile Himalayan region — and to break the endless cycle of devastation and reconstruction — India needs to establish a Himalayan Climate and Disaster Monitoring and Response Centre (HCDMRC). This apex authority would function as the nerve centre for strengthening disaster preparedness and climate resilience across all Himalayan states. Importantly, it cannot remain confined to research functions alone; it must be endowed with clear operational authority to ensure preparedness, coordinate timely response, and oversee effective recovery. Its mission can have a focused seven-point action plan:1. Safeguarding the Himalayas: Implement eco-friendly regulations and thoroughly oversee the surroundings to prevent reckless development.2. Safer Development: Synchronize infrastructure initiatives with ecological realities, avoiding areas of high risk.

3. Identifying the Risks: Utilise scientific research to pinpoint regions most susceptible to cloud bursts, floods, landslides, earthquakes, and glacial lake floods.

4. Smart Solutions: Integrate engineering techniques with nature-inspired methods like slope reinforcement, flood management, and ecosystem restoration.

5. Empower Communities: Prepare and supply local authorities, panchayats, and volunteers to ensure neighbourhoods serve as the initial line of defence.

6. Rapid Response: Create specialised, highly-trained high-altitude rescue and recovery units to respond quickly during emergencies.

7. Science in Action: Collaborate with leading research organisations — such as the Wadia Institute, GB Pant Institute, IIT Roorkee, National Institute of Hydrology, ICFRE, and the Forest Survey of India — to guarantee that policies are based on the highest scientific expertise.

The Last Chance to Act

The Himalayas are not just mountains-they are the water towers of India, the birthplace of its great rivers, and the custodians of its biodiversity. The Dharali and Kishtwar tragedies must not fade into another chapter of ignored warnings

A dedicated climate and disaster resilience policy for the Himalayan states is no longer a matter of debate — it is an urgent necessity. We have the science. We have the lessons from past disasters. What remains is the political will to act. The time to protect the Himalayas is slipping away — if we wait any longer, we will be left with mountains of regret where once stood mountains of hope.

# If We Don't Reinvent the Chip, AI Will Break the Planet

Recently, I was in conversation with some fellows from Silicon Valley and Shenzhen — two of the world's tech powerhouses — swapping stories about our latest AI projects. One of them pulled up a live feed from their lab: A warehouse-sized hall lined with racks of AI servers, each glowing and humming like a beehive in overdrive. In the corner, an engineer pointed to a monitor showing the facility's power draw — more than an entire city block. For a moment, the conversation went quiet. We all knew what that number meant.In a world already straining its energy grids, AI's appetite is not just impressive — it is a warning. That night, I could not shake a question: If this is just the beginning, how will we keep the lights on for the AI future? We talk about artificial intelligence as if it is a purely digital revolution — a clean leap from matter into mind. But AI is a physical machine, and physical machines run on energy.A single large AI model can consume as much electricity as hundreds of homes do in a year. Multiply that across the dozens of tech companies in an arms race to build ever-bigger models, and we are creating a new kind of energy hunger.This is not just a climate issue. It is a geopolitical one. Energy efficiency in AI will decide who controls the technology, how widely it is shared, and whether we can use it without accelerating global warming. And right now, we are on track to lose that control. We have a narrow window to change course — and it begins with radically rethinking the chips at the heart of AI.Learning from the brain: Your brain runs on about 20 watts — the same as a dim light bulb — yet it can do things no supercomputer can, like recognise a face in a crowd instantly. Engineers are trying to capture that efficiency with "neuromorphic" chips, which mimic the brain's ability to fire only when needed.Intel's Loihi chip has used up to 100 times less power for certain AI tasks. IBM's TrueNorth has matched the accuracy of standard systems with 200 to 300 times less energy. In medicine, neuromorphic designs have shrunk power demands so much that a heart monitor could run for a year on a single battery.This is the kind of leap we need — but at an industrial scale. Most computers push electrons through metal. Optical processors use light instead. Photons move faster, produce less heat, and can handle massive amounts of data in parallel. Researchers at Tsinghua University have built an optical AI chip over 4,000 times more energy-efficient than a leading Nvidia graphics chip for certain tasks. Some designs can perform a calculation using less energy than a single photon — a feat that sounds like science fiction but is real today. The catch: Most still require electronic components for parts of the job. But a hybrid optical–electronic future is possible — and it would cut the energy bill for AI data centres by orders of magnitude.Quantum shortcuts: Quantum computers operate on qubits — quantum bits — which can exist in multiple states at once. This means they can explore many possible solutions in parallel, rather than checking them one by one like classical computers. For certain problems, such as optimising complex systems or simulating molecules, they could solve in seconds what would take a conventional supercomputer thousands of years.That is not just about speed. Every wasted second on a conventional chip burns more electricity. A quantum machine that finishes in seconds uses dramatically less total energy, even if it draws more power while running. Early results are promising. Researchers at Cornell University are pairing quantum processors with classical systems in hybrid setups, sending only the most complex parts of a problem to the quantum side. In initial tests, these hybrid systems have cut AI energy use by 10 to 12 per cent. That may sound small, but scaled across the global data centre network, it is the energy equivalent of taking millions of cars off the road.The real prize is further ahead. If quantum accelerators mature, they could allow AI models to handle massive computations — like simulating climate systems or designing new materials — without requiring supercomputer-scale energy. That is the kind of shift that could turn AI from an energy liability into a climate asset.Why does this matter now? The International Energy Agency warns that global data centre electricity demand could double by 2026 — and AI is a major driver. Small efficiency tweaks will not keep up. We need breakthroughs that slash power use by factors of ten, a hundred, even a thousand. Think of what that would mean:

1. AI models that run on a smartphone without draining its battery.
2. Data centres that do not rival coal plants in emissions.
3. An AI revolution that strengthens, not undermines, our fight against climate change.

The obstacles are not technical alone: Building ultra-efficient chips requires new factories, new materials, and new software written from scratch. Companies are heavily invested in current GPU technology.Market inertia is a powerful enemy of change. That is why this cannot be left to market forces. It requires a Manhattan Project for efficient computing — a coordinated push from Governments, industry, and academia, with the urgency we brought to putting a man on the moon. The choice ahead: We can keep chasing bigger AI models and let our energy systems strain under the load. Or we can build an AI future where power is not the bottleneck, but the enabler. The nation — or the company — that cracks ultra-efficient AI computing will not just lead in technology. It

# PERUMIN 37:Gateway to Minerals and Rare Earths

India and Peru have always had friendly relations. PERUMIN 37 Mining Convention, one of the world's most important platforms for dialogue, innovation, and collaboration in the mining sector, is an opportunity Indian investors cannot afford to missThis September, the Peruvian city of Arequipa will welcome thousands of industry leaders, policymakers, and investors to PERUMIN 37 Mining Convention, one of the world's most important platforms for dialogue, innovation, and collaboration in the mining sector. Scheduled from 22 to 26 September 2025, this global event presents an extraordinary opportunity for India to deepen its engagement with Peru in a sector that is critical for energy security, technological progress, and long-term industrial growth.For decades, mining has been the backbone of Peru's economy, shaping its identity as a reliable and globally competitive supplier of natural resources. Today, as the world shifts towards clean energy, green technologies, and digital transformation, Peru's role has only become more significant. At the same time, India's rapid economic growth and ambitious energy transition require secure access to key minerals and rare earths. It is here — at the intersection of Peru's abundant resources and India's rising demand — that PERUMIN 37 emerges as a natural platform for partnership.

Peru: A Mining Powerhouse

Peru is consistently ranked among the top global producers of several strategic minerals. The country is the second-largest producer of copper worldwide, accounting for around 12 per cent of global output. It is also a leading producer of silver, zinc, tin, and gold. These resources are not only vital for traditional industries but also for emerging sectors such as renewable energy, electric mobility, and digital infrastructure.For India, copper represents a crucial input for electrification, from power grids to electric vehicles. With demand projected to rise sharply in the coming decades, securing reliable and long-term supply chains is a pressing priority. Peru, with its stable production base and commitment to sustainable mining, offers precisely that. Moreover, Peru is home to emerging reserves of rare earth elements (REEs) — the minerals essential for semiconductors, defence technologies, wind turbines, and advanced electronics. As global powers seek to diversify REE supply chains away from a handful of dominant sources, Peru's deposits present India with a strategic alternative. For Indian companies, engaging with Peru today could mean gaining an early-mover advantage in a sector that will define the industries of tomorrow.



PERUMIN 37: Innovation Meets Opportunity

What makes PERUMIN unique is that it is not only a commercial showcase but also an intellectual forum that brings together every stakeholder in the mining ecosystem. This year's edition will feature the Mining Summit and TIS Forum, where global experts and policymakers will discuss the latest industry trends, from decarbonisation and digital mining to sustainable practices. The Exhibition will host more than 1,170 stands displaying cutting-edge mining equipment, services, and environmental innovations, while the International Pavilions will create space for direct dialogue between foreign delegations, investors, and Peruvian leaders.In addition, specialised forums on water management, logistics, energy transition, and inclusion will highlight how mining can align with the UN Sustainable Development Goals. With more than 65,000 participants expected and delegations from at least nine countries, PERUMIN 37 will serve as a global hub for governments, mining companies, financiers, suppliers, and academic institutions alike.

Why Indian Investors Should Engage?


India is projected to become one of the largest mineral importers globally over the next two decades. Its industrial future will depend on reliable access to copper, zinc, lithium, and rare earths. PERUMIN 37 offers Indian investors the chance to position themselves strategically in this evolving landscape. By participating in the convention, Indian companies will have the opportunity to explore joint ventures with Peruvian and international mining firms, secure supply contracts for critical minerals vital to India's clean energy and defence sectors, and introduce homegrown technologies in areas such as digital mining, environmental solutions, and renewable integration-fields where Peru is actively seeking innovation. Beyond commercial gains, such engagement will also help strengthen bilateral trade ties, building on the growing cooperation between India and Peru in minerals, fertilisers, and other emerging industries. Importantly, Peru welcomes Indian companies not merely as investors but as long-term partners in sustainable growth. With a government committed to modernising mining governance, promoting transparency, and ensuring that local communities benefit from resource wealth, Peru positions itself not just as a supplier of minerals but as a reliable and responsible partner for investment.

A Shared Future of Growth

The relationship between India and Peru has always been one of friendship and mutual respect. In recent years, it has expanded into new domains — from trade in fertilisers and textiles to cooperation in science and technology. Mining and critical minerals now offer the most dynamic frontier for this partnership.As Peru invests in greener and more technologically advanced mining practices, we see India as a natural ally in this transformation. Indian expertise in digital innovation, renewable energy, and sustainable infrastructure can complement Peru's resource base, creating a partnership that benefits not only our two countries but also contributes to global goals of sustainable development.PERUMIN 37 is more than an industry convention; it is a bridge connecting Peru's abundant resources with India's industrial ambitions. I warmly invite Indian investors, policymakers, and entrepreneurs to join us in Arequipa this September.By engaging in PERUMIN 37, India and Peru can transform shared opportunities into lasting partnerships, ensuring that both nations advance together towards a future of clean energy, innovation, and inclusive growth.I should count it a deep personal satisfaction, and my government's confidence amply vindicated, were my labours to bear enduring fruit; for more than eight years I have dedicated myself in India to the strengthening of bilateral relations, the enlargement of trade and commerce, and, in more recent years, the cultivation of tourism. It is the vision of the Peruvian government that the two most ancient civilisations, India and Perube drawn ever closer in amity and purpose, so that together they may contribute to the noble endeavour of shaping a just and enlightened new world order. The time is right for India to deepen its presence in Peru's mining sector. The gateway is open: PERUMIN 37 awaits.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# ఏ జట్టునైనా ఓడిస్తాం.. ఈ సారి టైటిల్ మాదే..



ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ మెగా టోర్నమెంట్ ప్రారంభానికి ఇంకా 20 రోజులే మిగిలి ఉన్న సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 9న అబుదాబి వేదికగా బంగ్లాదేశ్, హాంకాంగ్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఆసియా కప్ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ జాకర్ అలీ అనిక్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ ఏడాది ఆసియా కప్ టైటిల్‌ను గెలవడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్ జట్టు ఇప్పటివరకు ఆసియా కప్ టైటిల్‌ను ఒక్కసారి కూడా గెలవకపోవడం గమనార్హం. ఇంతకు ముందు 3 సార్లు(2012, 2016, 2018) ఫైనల్ చేరుకున్నప్పటికీ, ప్రతిసారీ చివరి అడుగులో ఓటమి పాలైంది.ఈ సారి ఎలాగైనా ఆసియా కప్ టైటిల్ గెలిచి తమ సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలకాలని బంగ్లాదేశ్ వ్యూహాలు రచిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే 20 మంది ఆటగాళ్లతో కూడిన ప్రిలిమినరీ జట్టును బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. అంతే కాకుండా ఆసియా కప్ టోర్నమెంట్ కోసం యూఏఈలో ఒక ప్రత్యేక శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయనుంది. ఇటీవలే బంగ్లాదేశ్ కెప్టెన్ లిట్టన్ దాస్ నాయకత్వంలో శ్రీలంక, పాకిస్థాన్‌లతో జరిగిన టీ20 సిరీస్ లను గెలుచుకుని మంచి ఫామ్‌లో ఉంది.మీడియా సమావేశంలో జాకర్ అలీ మాట్లాడుతూ..”టైటిలే లక్ష్యంగా ఈసారి ఆసియా కప్‌లో బరిలోకి దిగుతున్నాం. ఈసారి ఛాంపియన్లుగా నిలుస్తామన్న నమ్మకం మా డ్రెస్సింగ్ రూమ్‌లోని ప్రతి ఒక్కరికీ ఉంది. మా జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారు. ప్రతి ఒక్కరూ తీవ్రంగా శ్రమిస్తున్నారు. మేము ఏ జట్టును కూడా తేలికగా తీసుకోవడం లేదు. ఈ టోర్నమెంట్‌లో మాకు ప్రత్యేక ప్రణాళికలేవీ లేవు, కానీ ఏ జట్టుతో ఆడినా మా సహజసిద్ధమైన ఆటను కొనసాగించాలని అనుకుంటున్నాం. ఈ టోర్నీలో మెరుగైన ప్రదర్శన చేసేందుకు అన్ని విధాలుగా సిద్ధమవుతున్నాం” అని అన్నారు.బ్యాట్స్‌మెన్: లిట్టన్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్ తమీమ్, ఎండి నయీమ్ షేక్, సౌమ్య సర్కార్, మహ్మద్ పర్వేజ్ హొస్సేన్ ఎమోన్, తౌహిద్ హృదయ్, జాకర్ అలీ అనిక్, షమీమ్ హుస్సేన్, నజ్ముల్ హొస్సేన్, మహిదుల్ ఇస్లాం భుయాన్ అంకోన్, మహ్మద్ సైఫ్ హసన్.ఆల్-రౌండర్లు/బౌలర్లు: మెహిదీ హసన్ మిరాజ్, రిషాద్ హొస్సేన్, షాక్ మహేదీ హసన్, తన్వీర్ ఇస్లాం, నసుమ్ అహ్మద్, హసన్ మహమూద్, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్ సాకిబ్, సైఫుద్దీన్, నహిద్ రానా, ముస్తాఫిజుర్ రెహమాన్, షోరీఫుల్ ఇస్లాం, సయ్యద్ ఖలీద్ అహ్మద్.గ్రూప్ వివరాలు: ఆసియా కప్‌లో బంగ్లాదేశ్ జట్టు గ్రూప్-బిలో ఉంది. ఈ గ్రూప్‌లో బంగ్లాదేశ్‌తో పాటు శ్రీలంక, హాంకాంగ్, ఒమన్ జట్లు ఉన్నాయి.

# కోహ్లీ గురించి రాబిన్ ఊతప్ప చెప్పింది నిజమే: అంబటి రాయుడు

విరాట్ కోహ్లీకి నచ్చకపోతే జట్టులో చోటు దక్కదని, అందుకు అంబటి రాయుడే ఉదాహరణని ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప వ్యాఖ్యానించాడు. అప్పట్లో ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. తాజాగా ఈ కామెంట్స్‌పై స్పందించిన రాయుడు.. ఊతప్ప చెప్పింది నిజమేనన్నాడు. కోహ్లీకి నచ్చకపోతే జట్టులో కొనసాగలేమని స్పష్టం చేశాడు. కానీ 2019 వన్డే ప్రపంచకప్ జట్టు నుంచి తనను తప్పించడం వెనుక విరాట్ కోహ్లీ లేడన్నాడు. ఏ ఒక్కరి నిర్ణయం కారణంగా తనపై వేటు వేయలేదని, టీమ్ మేనేజ్‌మెంట్ కలిసి సమష్టిగా తీసుకున్న నిర్ణయమని చెప్పాడు.‘భారత క్రికెట్‌లో ఆటగాళ్ల ఇష్టాలు, అయిష్టాల గురించి రాబిన్ ఊతప్ప చెప్పింది నిజమే. కానీ అది ఒక నిర్దిష్ట సమయానికి మాత్రమే పరిమితం. నేను ఒక ఇంటర్వ్యూలో విరాట్ కోహ్లీ నాకు మద్దతుగా నిలిచాడని చెప్పాను. కానీ జనాలు ఏదో ఒక విషయాన్ని పట్టుకొని దాని గురించి మాట్లాడుతుంటారు. కానీ నన్ను తప్పించడం వెనుక విరాట్ కోహ్లీనే కాదు ఏ ఒక్కరు లేరు. అది టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయం. ఈ విషయంలో ఏ ఒక్కర్ని నిందించలేం.రాబిన్ ఊతప్ప చెప్పినట్లు నాకు 2019 వన్డే ప్రపంచకప్ కోసం జెర్సీ, కిట్ అందాయి. ఎందుకంటే మెగా టోర్నీ కోసం 20-25 మంది ఆటగాళ్లను సిద్ధం చేస్తారు. ఆ క్రమంలో నాకు కూడా జెర్సీ, కిట్ వచ్చాయి. ప్రపంచకప్ ప్రాబబుల్స్‌లో ఉన్న 25 మంది ఆటగాళ్ల వీసాలు, జెర్సీలు సిద్ధం చేస్తారు. చివరి నిమిషంలో అన్ని పనులు చేయడం కష్టం కాబట్టి ముందే చేస్తారు. ఆ తర్వాతే జట్టు ఎంపిక జరుగుతుంది. నన్ను జట్టులో నుంచి తీసేయలేదు. ప్రాబబుల్స్ నుంచి పక్కనపెట్టారు.నన్ను పక్కనపెట్టినందుకు నేను బాధపడలేదు. కానీ నెంబర్ 4లో బ్యాటర్ లేకుంటే ఎలా? ఆ స్థానంలో ఆల్‌రౌండర్‌ను ఎలా ఆడిస్తారనేది నిరాశకు గురి చేసింది. నెంబర్ 4లో బ్యాటింగ్ చేసేందుకు 3 డైమెన్షనల్ ఆటగాడు ఎందుకు? టాపార్డర్, మిడిలార్డర్‌ల మధ్య వారధిగా ఉండే బ్యాటర్ అవసరం అనేదే నా బాధ. కానీ ఇది ఎవరూ అర్థం చేసుకోలేదు.’అని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు.2019 వన్డే ప్రపంచకప్ జట్టులో తనకు అవకాశం రాకపోవడంపై అప్పట్లో అంబటి రాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎమ్మెస్కే ప్రసాద్ కారణంగానే తనకు అవకాశం రాలేదని ఆరోపించాడు. టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయాన్ని తప్పుబడుతూ అతను చేసిన త్రీడీ ట్వీట్ నెట్టింట తీవ్ర దుమారం రేపింది. చివరకు ప్రాబబుల్స్‌లో ఉన్న రాయుడికి ఆటగాళు గాయపడినా అవకాశం దక్కలేదు.

# కూలీ ఎఫెక్ట్.. లోకేష్ ప్లాన్ ఛేంజ్..?



కూలీ తర్వాత లోకేష్ కనగరాజ్ తన నెక్స్ట్ సినిమాను కార్తితో ఖైదీ 2నే చేస్తాడని అందరు అనుకున్నారు. దాదాపు లోకేష్ కూడా కూలీ సినిమా ప్రమోషన్స్ లో నెక్స్ట్ ఖైదీ 2నే అంటూ చెప్పుకొచ్చాడు. ఖైదీ 2 స్క్రిప్ట్ 34 పేజీలు అద్భుతంగా వచ్చిందని చెప్పాడు. లోకేష్ కనగరాజ్ మీద ఆడియన్స్ పై గురి ఏర్పడిన సినిమా ఖైది. కార్తి, లోకేష్ ఈ కాంబో పై ఎలాంటి హైప్ లేకుండానే వచ్చింది ఖైది. ఆ సినిమా ఇచ్చిన క్రేజ్ తో ఏకంగా ఎల్.సి.యు నే మొదలు పెట్టాడు లోకేష్.ఇక విక్రం తో మనోడి రేంజ్ మారిపోయింది. అసలు కూలీ కూడా ఎల్.సి.యు తరహాలోనే తీస్తున్నాడని తెగ హడావిడి చేశారు కానీ లోకేష్ ఎందుకో దీన్ని స్టాండలోన్ సినిమాగా ముగించాడు. ఐతే కూలీ తర్వాత ఇమిడియట్ గా కార్తి సినిమానే మొదలు పెట్టాలని అనుకున్న లోకేష్ ఇప్పుడు తన డెసిషన్ మార్చుకున్నాడని తెలుస్తుంది. కూలీ సినిమా చూసిన చాలామంది లోకేష్ వర్క్ కి సంతృప్తి కాలేదు.అందుకే తన స్టామినా ప్రూవ్ చేసుకోవాలని మళ్లీ మరో మల్టీస్టారర్ తోనే రావాలని చూస్తున్నాడట. ప్రస్తుతం దానికి సంబందించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతుందట. ఈసారి లోకేష్ కనకరాజ్ సూపర్ స్టార్ రజనీకాంత్ తో పాటు లోకనాయకుడు కమల్ హాసన్ ఇద్దరితో కలిసి ఒక క్రేజీ మల్టీస్టారర్ ప్లాన్ చేస్తున్నాడట. లోకేష్ కాంబోలో రజనీ, కమల్ మల్టీస్టారర్ అంటే ఇక అంచనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.విక్రం తో కమల్ కి సెన్సేషనల్ హిట్ ఇచ్చాడు లోకేష్. ఐతే రజనీతో కూలీ అన్ సాటిస్ఫైడ్ అనే చెప్పొచ్చు. కలెక్షన్స్ ఎలా ఉన్నా రజనీ, లోకేష్ కాంబో రేంజ్ సినిమా కాదని అంటున్నారు. అందుకే లోకేష్ ఖైదీని పక్కన పెట్టి మళ్లీ రజనీ, కమల్ హాసన్ తో పనిచేయాలని చూస్తున్నాడట. ఐతే ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ బయటకు రావాల్సి ఉంది.లోకేష్ నిజంగానే ప్లాన్ మార్చాడా లేదా అన్నది త్వరలో తెలుస్తుంది. లోకేష్ కనగరాజ్ ఖైదీ 2 కూడా భారీ హైప్ తో వస్తుంది. కార్తిలోనే ఊర మాస్ ని ఎక్స్ పోజ్ చేసిన సినిమా ఖైది. ఐతే ఆఫ్టర్ ఇయర్స్ ఖైదీ 2 వస్తుంది కాబట్టి ఆ మూవీపై కూడా భారీ క్రేజ్ ఉంది. అదీగాక ఎల్.సి.యు లో వస్తున్న ఖైదీ 2లో ఎవరెవరు ఉంటారన్న ఆసక్తి కూడా ఆడియన్స్ లో ఉంది. సో ఏ సినిమాతో వచ్చినా లోకేష్ ఈసారి మాత్రం డబుల్ ధమాకా ఇస్తాడని అంటున్నారు.

# పాన్ ఇండియా చిత్రాలతో క్లౌడ్ బరస్ట్ లా!

కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ఇప్పుడో సంచలనం. వరుసగా పాన్ ఇండియా చిత్రాల్లో ఛాన్స్ లు అందుకుంటూ విజయాలకంటే ముందుగానే స్టార్ లీడ్ కు అతి చేరువలో కనిపిస్తోంది. రిషబ్ శెట్టి స్వీయా దర్శక త్వంలో ‘కాంతారా’ చాప్టర్ వన్ పాన్ ఇండియాలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే శివ కార్తికేయన్ హీరోగా మురగదాస్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య తెరకె క్కుతోన్న ‘మదరాసీ’లోన ఈ భామే హీరోయిన్. ఈ రెండు చిత్రాలు చిత్రీకరణ తుది దశలో ఉన్నాయి.మిగతా పనులు పనులు పూర్తి చేసుకుని త్వరలోనే రిలీజ్ కానున్నాయి. మరోవైపు యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ %-%డ్రాగన్%-% చిత్రాన్ని ఇండియాస్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ గా



తెరకెక్కిస్తోన్న సంగతి తెలి సిందే. ఇందులోనూ రుక్మిణి వసంత్ నాయికగా నటిస్తోంది. ఎంతో మంది ఫేమస్ బ్యూటీలున్నా? ప్రశాంత్ ఏరికోరి మరీ రుక్మిణిని ఎంపిక చేసారు. సినిమాలో బలమైన పాత్రలోనే కనిపిస్తుందని ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో పాన్ ఇండియా చిత్రంలో రుక్మిణి కీలకంగా మారుతుందని తెలుస్తోంది.యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో ‘టాక్సిక్’ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో ఓ కీలక పాత్రకు రుక్మిణి ని తీసుకున్నట్లు సమాచారం. హీరోయిన్ గా కియారా అద్వాణీ నటి స్తున్నా? అక్క పాత్రలో నయనతార నటిస్తున్నా? తారా సుతారా, హ్యూమా ఖురేషీలాంటి భామలు ప్రాజెక్ట్ లు భాగమైనా? వాళ్లతో సంబంధం లేకుండా గీతూ మోహన్ దాస్ రుక్మిణికి ప్రాజెక్ట్ లో కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇవన్నీ పాన్ ఇండియా సినిమాలు కావడంతో రుక్మిణి వసంత్ పేరు నెట్టింట హాట్ టాపిక్ గా మారింది.వరుసగా బిగ్ స్టార్స్ చిత్రాల్లో అవకాశాలు అందుకోవడంతో క్లౌడ్ బరస్ట్ లా మారింది. స్టార్ హీరోయిన్లు ఎంతో మంది ఉన్నారు. బాలీవుడ్..టాలీవుడ్ ...కోలీవుడ్ లో రుక్మిణి ని మించిన ప్రతిభ గల నాయికలు కోకోకొల్లలు. కానీ వారందర్నీ పక్కనబెట్టి మరీ రుక్మిణి అవకాశాలు అందుకోవడం విశేషం. రుక్మిణి వసంత్ కన్నడిగా కావడం కూడా బాగా కలిసొచ్చిన అంశం. ‘డ్రాగన్’ తప్ప మిగతా సినిమాలన్నీ పాన్ ఇండియా లో రిలీజ్ అవుతోన్న కన్నడ చిత్రాలే. డ్రాగన్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కూడా కన్నడిగి కావడంతో? రుక్మిణి కే అవకాశం ఇచ్చారు అన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

# ఇద్దరు పిల్లల తల్లి, సర్జరీకి ముందే... ట్రోల్స్‌కి రియాక్షన్



ఇండస్ట్రీలో హిట్ పడ్డా, ఫ్లాప్ పడ్డా ట్రోల్స్ అనేవి వస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఫ్లాప్ అయితే నెగిటివిటీ ఎక్కువగా ఉంటుంది. ఇక సీనియర్ హీరోయిన్స్‌ను చాలా మంది చాలా రకాలుగా ట్రోల్స్ చేస్తూ ఉంటారు. అయితే ఇరవై ఏళ్ల తర్వాత ఇండస్ట్రీలో రీ ఎంట్రీ ఇచ్చిన నటి అన్షు ను నెటిజన్స్ దారుణంగా టార్గెట్ చేశారు. ఆ విషయం ఆమె షేర్ చేసిన స్క్రీన్ షాట్‌ను చూస్తే అర్థం అవుతుంది. సాధారణంగానే హీరోయిన్స్ గురించి పెద్ద ఎత్తున నెగిటివిటీ వ్యాప్తి చెందుతూ ఉంటుంది. కానీ అన్షు పై నెగిటివ్ కామెంట్స్ కు పెద్దగా కారణం ఏమీ లేదు. ఆమె చాలా ఆలస్యంగా రీ ఎంట్రీ ఇవ్వడం, ఇద్దరు పిల్లలకు తల్లి అయిన తర్వాత కూడా సినిమాల్లో నటించాలి అనుకోవడం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆమెను సోషల్ మీడియాలో ఒక వర్గం వారు మిమ్ములను అభిమానిస్తున్నాం అంటూనే విమర్శిస్తున్నారు.ఆ విషయాన్ని అన్షు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా షేర్ చేసింది. ఇద్దరు పిల్లల తల్లి అయ్యి ఉండి మీరు ఎందుకు ఇలాంటి సినిమాతో ఎంట్రీ ఇవ్వాలని అనుకున్నారు. ఇలాంటి సినిమా తో రీ ఎంట్రీ ఇచ్చినప్పుడు మీకు సిగ్గుగా అనిపించడం లేదా అంటూ చాలా మంది చాలా రకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. 20 ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇవ్వడం అనేది చాలా ఆలస్యం అని మీకు అనిపించలేదా.. అప్పుడు అయిన మీరు ఆలోచించాల్సింది కదా అని ఒకరు కామెంట్ చేశారు. సర్జరీకి ముందు మీరు చాలా అందంగా ఉండేవారు, ఇప్పుడు మీ అందం తగ్గింది, సర్జరీ చేయించుకోవాలని ఎందుకు అనిపించింది. సర్జరీ వల్ల మీరు అందం కోల్పోయారు అని మీకు అర్థం కావడం లేదా అంటూ కొందరు అన్షును ప్రశ్నించారు.ఇంకా చాలా మంది చేసిన నెగిటివ్ కామెంట్స్‌ను ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన అన్షు అందరికీ భలే రిప్లై ఇచ్చింది. నేను ఎలా ఉండాలి అనుకుంటానో అలా ఉంటాను, అంతే కాకుండా ఏదైనా జరగడానికి సమయం అంటూ ఉండదు. ఏమైనా ఏయాలి అనుకుంటే ఆలస్యం అయిందా, ముందే చేస్తున్నామా అని ఆలోచించకుండా ఎప్పుడు అనుకుంటే అప్పుడు చేయాలి అన్నట్లుగా చెప్పుకొచ్చింది. ఏ పనికి ఎప్పుడూ ఆలస్యం కాదు అన్నట్లుగా ఆమె పోస్ట్‌లో పెట్టింది. సోషల్ మీడియాలో ఎంతగా నెగిటివ్ కామెంట్స్ చేసినా కూడా తాను స్పందించను అంది. అంతే కాకుండా ముందు ముందు కూడా తాను సినిమాల్లో నటించడంతో పాటు, వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్‌ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తాను అన్నట్లుగా చెప్పుకొచ్చింది.2002లో మన్మధుడు సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన అన్షు కేవలం నాలుగు సినిమాలు చేసి కనిపించకుండా పోయింది. మన్మధుడు సినిమా సూపర్ హిట్ కావడంతో అన్షుకి వెంటనే ఆఫర్లు వచ్చాయి. కానీ ఆమె ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంది. ప్రభాస్‌తో రాఘవేంద్ర సినిమాను చేసింది. ఆ సినిమా నిరాశ పరచినా కూడా హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంది. అందుకే అన్షు మరింతగా బిజీ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ మిస్సమ్మ, జై సినిమాల తర్వాత అన్షు కనిపించలేదు. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత మజాకా సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది. రావు రమేష్ కి జోడీగా ఈ సినిమాలో నటించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. మజాకా సినిమా తర్వాత అన్షు కి రెండు మూడు సినిమా ఆఫర్లు వచ్చాయి. అతి త్వరలోనే ఆ సినిమాలు సెట్స్ పైకి వెళ్లి, వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM